
తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం








బుధవారం నవంబర్ 26 2025 | సంపుటి :03 | సంచిక :146 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,


# భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య

- రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేటితో పూర్ణాహుతి
- ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం
- ధ్వజారోహణతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయి
- అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని మోడీ





భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అయోధ్య రామాలయం శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభిం చారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్దాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. రామభక్తుల సంకల్పం సిద్ధించింది. కోట్లాది మంది కల సాకారమైంది. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించింది. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక.

## రూ.2,500 కోట్ల డ్రగ్స్ రాకెట్‌లో నిందితుడు.. దుబాయ్‌లో చిక్కాడు!



దుబాయ్‌లో ఉంటూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల ముఠాను నడిపిస్తున్న పవన్ ఠాకూర్ అనే వ్యక్తిని అక్కడి దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడిపై నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో సెప్టెంబరులో ఇంటర్నేషనల్ సిల్వర్ నోటీస్ జారీ చేసింది. దీంతో చర్యలకు ఉపక్రమించారు. గత ఏడాది దేశంలో పట్టుబడ్డ అతిపెద్ద కొకైన్ రాకెట్లలో ఒకదానికి అతడే ప్రధాన సూత్రధారి. త్వరలో భారత్‌కు రప్పించేందుకు భారత అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.నవంబర్ 2024లో దిల్లీలో దాదాపు 82 కిలోల అత్యంత నాణ్యమైన కొకైన్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ దాదాపు రూ.2,500 కోట్లు. దీన్ని ఒక భారత నౌకాశ్రయం నుంచి ట్రక్కులో దిల్లీకి తరలించారు.

పేజి 2లో ▶

## జీహెచ్‌ఎంసీ విస్తరణకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది
- రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను మంత్రి శ్రీధర్‌బాబు మీడియాకు వెల్లడించారు.



హైదరాబాద్: జీహెచ్‌ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. 27 మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను మంత్రి శ్రీధర్‌బాబు మీడియాకు వెల్లడించారు. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

పేజి 2లో ▶



## నగరంలో ఉన్న విలువైన భూములు హాంఫట్

- 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ
- రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతున్న సిఎం రేవంత్
- రాత్రికి రాత్రే బిలియనీర్ కావాలన్న లక్ష్యంతో కదుపుతున్న పావులు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు

పేజి 2లో ▶

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

### ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాలు ప్రారంభం

డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణ, సంబంధిత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వివిధ విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కు తుది మెరుగులు దిద్దుతున్నారు. మంగళవారం నుంచి నవంబర్ 30 వరకు కమాండ్ కంట్రోల్ సెంటర్లో వరుసగా ఈ సమీక్ష సమావేశాలు జరుగుతాయి. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్బాబు వరుసగా జరిగే అన్ని సమావేశాల్లో పాల్గొంటారు. ఆయా విభాగాల సమీక్షలో సంబంధిత మంత్రులు పాల్గొంటారు.

పేజి 2లో ▶




## చెక్ డ్యామ్‌లపై విజిలెన్స్ విచారణ ఏమైంది?: సీఎం రేవంత్‌రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ



హైదరాబాద్: తెలంగాణలో చెక్ డ్యామ్‌లు కూలిపోవడంపై అనుమానాలున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మనేరు నదిపై కట్టిన చెక్ డ్యామ్‌లు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేజి 2లో ▶

## మోగిన స్థానిక ఎన్నికల నగారా

- మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ
- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడి




పేజి 2లో ▶

## చెక్ డ్యామ్ కూల్చివేత ఇసుక మాఫియా పనే

### గుంపుల వద్ద డ్యామ్‌ను పరిశీలించిన హరీష్ రావు



కెసిఆర్ హయాంలో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి మల్లన్న సాగర్ ఎవరు కట్టారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల వద్ద పేల్చిన చెక్ డ్యామ్‌ను పార్టీ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, దాసరి మనోహర్ రెడ్డి, రసమయి బాలకిషన్, నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యామ్‌ను కూల్చివేసింది కాంగ్రెస్ నేతలేనన్నారు. కాంగ్రెస్ హయంలో చెరువులు, చెక్ డ్యామ్‌ల పేల్చివేత నిత్య చర్యగా మారిందన్నారు. గతంలో పెద్దపల్లి భోజన్న పేట వద్ద హుస్సేన్ మియావాగుపై కూడా చెక్ డ్యామ్ పేల్చివేశారని ఆరోపించారు.

పేజి 2లో ▶

# సంపాదకీయం

## కులాల లెక్కలతో జాతి నిర్మాణమా

కఠోర వాస్తవాలకు అక్షర రూపాలుగా, సిద్ధాంతాలుగా నిలిచినవి ఒకపట్టాన అంతరించిపోవు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం నినాదాలు ఫ్రెంచ్ విప్లవంతో హోరెత్తాయి. అవి సాకారం కావాలన్న తపన మనుషుల్లో బలంగా ఉండబట్టే ఇప్పటికీ అవి మారుమోగుతున్నాయి. మనుషులను తట్టిలేపుతూనే ఉన్నాయి. కడలి ఆటుపోటుల్లా కొంతకాలం వాటికి ప్రాబల్యం పెరగొచ్చు. తరగొచ్చు. పూర్తిగా సమసిపోవటమంటూ ఉండదు. సోషలిజం పేరుతో ఏర్పాటైన రాజ్యాలన్నీ కుప్పకూలిన తర్వాత మార్క్సిజం ప్రపంచం నుంచే అంతరించిపోతుందనే భావన కలిగింది. మానవమేధపై 150 ఏళ్ల మార్క్సిస్టు భావాల నియంతృత్వం తొలగిపోయిందని ఘనంగా ప్రకటనలూ వెలువడ్డాయి. ప్రపంచాన్ని ఆర్థిక సంక్షోభాలు కుదిపివేస్తున్నప్పుడూ, పర్యావరణం ప్రమాదస్థాయికి చేరుతోందన్న హెచ్చరికలు ప్రబలుతున్నప్పుడూ పరిష్కారాల అన్వేషణలో ఆ భావాలకు ప్రాధాన్యం ఏదో విధంగా వస్తూనే ఉంది. వాటిల్లో కొన్ని ఇప్పటి పరిస్థితులకు సరిపోకపోవచ్చు. కొన్నిటిని పరిపుష్టం చేయాల్సి రావొచ్చు, కొన్నిటిని వదులుకోవాల్సీ రావొచ్చు. కానీ అన్నిటినీ పూర్తిగా పక్కకుపెట్టే స్థాయికి మానవ సమాజం ఇంకా ఎదగలేదు. సంపద పంపిణీలో న్యాయబద్ధత ఉండాలనే మనుషుల యుగయుగాల తపనకు అక్షరరూపం ఇవ్వబట్టే అవి అంతరించటం లేదు. అలాగే మన చేతల్లో, చేతనలో, మంచిచెడుల అంచనాల్లో, ఎక్కువ తక్కువ కొలతల్లో కులదృష్టి ప్రబలంగా ఉన్నంతవరకూ 90 ఏళ్ల క్రితం అంబేద్కర్ వ్యక్తంచేసిన భావాలకూ కాలదోషం పట్టదు. 'కులం పునాదులపై మీరు దేన్నీ నిర్మించలేరు. ఆ పునాదిపై జాతిని నిర్మించలేరు. ఆ పునాదిపై నైతికతను స్థాపించలేరు. ఆ పునాదిపై దేన్ని నిర్మించినా అది పగుళ్లు వారుతుంది. అసంపూర్ణంగా మిగిలిపోతుంది' అని అంబేద్కర్ ఆనాడు చేసిన హెచ్చరికలో ఎంతో ప్రగాఢత, కఠోర సత్యం ఉన్నప్పటికీ సమకాలీన భారతం అందుకు వ్యతిరేక దిశలోనే వెళుతోంది.

కులాలవారీగా మనుషులను లెక్కించి ఆ మేరకు పదవులూ, ఉద్యోగాలూ, విద్యా సీట్లనూ పంచాలన్న విధానాన్ని ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఎంచుకుంటే.. బీజేపీ కూడా తన సిద్ధాంతాలను సవరించుకుని పరుగుపందెంలో రెండడుగులు ముందుకే వేసి అందరినీ ఆశ్చర్యపరచింది. లోక్‌సభ ఎన్నికల ప్రణాళికలో కులగణన గురించి ఒక్క ప్రస్తావన కూడా లేకుండా జాగ్రత్తపడిన బీజేపీ, బిహార్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునో, కాంగ్రెస్‌కు గట్టి రాజకీయ ప్రచారాస్త్రం లేకుండా చేయాలనో దానికి అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది చివర నుంచి ప్రారంభమయ్యే జనాభాగణనలో కులాలను లెక్కించటానికి మంత్రివర్గం ఆమోదముద్ర కూడా వేసేసింది.

కులాలకు సంబంధించి ఏ సమాచారాన్ని సేకరిస్తారన్న దాని గురించి ఇప్పటికింకా అధికారికంగా ఎలాంటి వివరాలు వెల్లడి కాలేదు. కులాల వారీగా తలలెక్కలు తేల్చినంత మాత్రాన సామాజిక, ఆర్థికస్థితిగతులపై కొత్తవెలుగులేవీ ప్రసరించవు. ఎస్సీ, ఎస్టీల గణనకు సంబంధించి ఇప్పటి వరకూ అనుసరిస్తున్న పద్ధతులను మాత్రమే ఇతర కులాల తలలెక్కల విషయంలో అనుసరిస్తే ఎవరు ఎక్కడ ఉన్నారో తెలియటం చాలా కష్టం. సంపదల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యాపరంగా ఒక కులం ముందంజలో ఉందా? బాగా వెనుకబడి ఉందా? అన్నది తెలుసుకోలేం. జనాభా లెక్కల్లో ఎస్సీ, ఎస్టీలు కులాలవారీగా ఎంతమంది ఉన్నారో తెలుస్తుంది. వారి అక్షరాస్యతా శాతాన్ని సులువుగా తెలుసుకోవచ్చు. పట్టణ, గ్రామీణాల్లో నివసించే శాతాలనూ గ్రహించొచ్చు. ఇంకాస్త కష్టపడి కూడికలు వేయగలిగితే విద్యా స్థాయిలనూ లెక్కించవచ్చు. వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగంలో ఎంతమంది పనిచేస్తున్నారో కూడా తెలుసుకోవచ్చు. ఇంతకుమించి సమాచారాన్ని తెలుసుకోలేం.

కులంతో పాటు ఆర్థిక, ఉద్యోగ, విద్యా పరిస్థితులపై సర్వే చేపడితేనే కొంత సమగ్ర చిత్రం వస్తుంది. ఆస్తులు, సంపదల గురించి ప్రజలు పూర్తి సమాచారం వెల్లడించరు. అందుకే అది పరిమిత చిత్రంగానే ఉంటుంది. ఈ పరిమితి ఉన్నా బిహార్‌లో చేపట్టిన కుల సర్వేలోనే కొన్ని అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. వాటిని బహిరంగపరచారు. మిగతా సర్వేల విషయంలో అదీ జరగటం లేదు. తెలంగాణలో చేపట్టిన సర్వేలో తేలిన కీలక విషయాలను ఇప్పటికీ వెల్లడించలేదు. కర్ణాటకలోనూ అదే చేశారు. రాజకీయంగా సున్నితమనుకున్న సమాచారాన్ని తొక్కిపట్టటం ఒక అలవాటుగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యా సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను వర్గీకరించటానికి ఏర్పాటు చేసిన జస్టిస్ రోహిణీ కమిషన్ ఇచ్చిన నివేదికను బహిర్గతం చేయలేదు. అయిదున్నర ఏళ్లు కసరత్తుచేసి రూపొందించిన నివేదికను వెల్లడించటానికి రాజకీయ అవసరం ఇంకా రాలేదు. అనధికారికంగా వెల్లడైన సమాచారం ప్రకారం కేంద్ర జాబితాలో 2,633 బీసీ కులాలు ఉంటే అందులో కేవలం 40 కులాలు.. మొత్తం రిజర్వేషన్లలో 50 శాతాన్ని దక్కించుకున్నాయి. 994 కులాలు ఒక్క ఉద్యోగాన్నీ, ఒక్క విద్యా సీటునూ పొందలేదు. 1400 కులాలకు 1 శాతం కంటే తక్కువ ప్రాతినిధ్యం లభించింది. బిహార్ కులసర్వేలో వెల్లడైన విషయాలను పరిశీలించినా తేలేది అదే. అక్కడ ప్రభుత్వ ఉద్యోగాలు 20,49,370 ఉంటే 6,21,481 ఉద్యోగాల్లో ఓబీసీలు (జనాభాలో 27శాతం) ఉన్నారు. ఓబీసీల కంటే జనాభాలో ఎక్కువ ఉన్న ఈబీసీలకు (36శాతం) 4,61,725 ఉద్యోగాలు మాత్రమే దక్కాయి. మొత్తంగా చూస్తే బీసీలకు ఉద్యోగాల్లో 52శాతం వరకూ ప్రాతినిధ్యం లభించినా విడివిడి కులాల పరంగా లెక్కిస్తే నాలుగైదు కులాల ఆధిపత్యమే కనపడుతుంది.

జనాభా సేకరణలో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి లభ్యమైన సమాచారాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం సమగ్రంగా ప్రజలముందు పెట్టటం లేదు. ఆ వర్గాలకు సంబంధించి విద్యా, ఉద్యోగ విషయాలతో పాటు ఇళ్లకూ, ఇతర సౌకర్యాలకు సంబంధించిన (వాహనాలు, ఫోన్, టీవీ తదితరాలు) కులాలవారీ సమాచారాన్ని కావాలనుకుంటే కేంద్ర ప్రభుత్వం తయారుచేయగలదు. కానీ దానికీ పూనుకోలేదు. కులాల మధ్య అవాంఛిత పోటీ పెరుగుతుందనీ, వర్గీకరణ డిమాండ్లు ఊపందుకుంటాయనే మిషతో వాటికి దూరంగా ఉంది. దేశవ్యాప్తంగా అన్ని కులాల జనాభాను లెక్కించాలన్న నిర్ణయంతో భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వానికి ఆ వెసులుబాటు ఉండకపోవచ్చు. మొట్టమొదటిసారిగా 75శాతం పైగా జనాభాకు సంబంధించి కులాలవారీ లెక్కల వెల్లడితో ఎన్నో రూపాల్లో వర్గీకరణ డిమాండ్లు ఊపందుకుంటాయి. ఇక రాజకీయ డిమాండ్లు కూడా ఒక పట్టాన పరిష్కరించలేని సమస్యలుగా మారతాయి. కులలెక్కలతో ప్రతి సమస్యనూ ఆ కోణంలో చూసే దృక్పథం పెరిగిపోయే ప్రమాదమూ ఉంటుంది. రాజకీయ కారణాలతో బహిరంగపర్చని సమాచారాన్ని వెల్లడించాలనే ఒత్తిళ్లూ ఎక్కువవుతాయి.

కులలెక్కలతో ప్రభుత్వరంగంతో పాటు ప్రైవేటురంగంలో కూడా ఎవరు ఎక్కడ ఉన్నారో తేల్చాలనే డిమాండ్లు ఊపందుకుంటాయి. అతితక్కువ ప్రాతినిధ్యం ఉన్న కులాలు ఎక్కువగా దాన్ని సాధించటానికి కొత్త మార్గాలను అన్వేషిస్తాయి. మూడు నాలుగు వర్గీకరణలు ఉన్నచోట పది వర్గీకరణలు కావాలనే డిమాండ్లు మొదలవుతాయి. ప్రభుత్వరంగంలో ఉద్యోగాలు పరిమితం అయిపోతున్న నేపథ్యంలో ప్రైవేటురంగంలో చోటు కల్పించాలనే ఒత్తిడి పెరుగుతుంది. ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వటంలోనూ సంక్లిష్టతలు తలెత్తుతాయి. రెండుమూడు కులాలు జట్టుకట్టి ఫలితాలను శాసించటానికి పూనుకోవచ్చు. మరో రెండుమూడు కులాలు ప్రత్యర్థి శిబిరంగా మారి వ్యవహారాలు నడపొచ్చు. కులాల లెక్కలు జిల్లాల స్థాయిల్లో లభ్యమైన తర్వాత తలెత్తే రాజకీయ పెనుగులాటలు ఏ విధంగా ఉంటాయో స్పష్టంగా ఇప్పటికిప్పుడు అంచనా వేయలేకపోయినా కులదృక్పథాలను అవి విపరీతంగా పెంచుతాయి. ఇక ప్రతి పదేళ్లకూ కులలెక్కలు తీయటం సర్వసాధారణమైతే తలెత్తే పరిస్థితి మన ఆలోచనలను మరింతగా కులమయం చేస్తుంది.

రాజకీయ ప్రయోజనాన్ని ఆశించకుండా ఏ విధానాన్నీ ఏ పార్టీ తలకెత్తుకోదు. కులాలు ఆధారంగా ప్రత్యేక గుర్తింపూ, రాజకీయ డిమాండ్లూ తలెత్తకుండా చూడాలన్నది హిందూత్వ సాంస్కృతిక జాతీయవాదంలో ప్రధానంగా ఉంటుంది. కులగణనతో పెరిగే కులచైతన్యానికి ఆ సాంస్కృతిక జాతీయవాదానికి ఒకపట్టాన పొసగదు. ఈ సమస్య పొంచి ఉన్నా హిందూత్వ అజెండాగా ఉన్న బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం కులగణనకు మొగ్గుచూపింది. ఎందుకిలా చేసిందని ప్రశ్నించుకుంటే కులగణనతో లభ్యమయ్యే సమాచారాన్ని తన ప్రయోజనాలకు అనుగుణంగా వెల్లడించే చాకచక్యం తనకుందన్న భావన కారణం కావొచ్చు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ అజెండా లేకుండా చేయాలన్న లక్ష్యం ఎలాగూ ఉండనే ఉంది. హిందూత్వకు అడ్డంకి అనుకుంటే కులగణన సమాచారాన్ని ఓసీలు ఇంతమంది.. బీసీలు ఇంతమంది.. అన్నదానికే పరిమితం చేసి (విడివిడి కులాలవారీ కాకుండా) జాతి సమైక్యత పేరుతో మిగతా సమాచారాన్ని వెల్లడించకుండా ఉండే అవకాశాన్నీ కొట్టేయలేం. 2011లో 5000 కోట్ల రూపాయలకు పైగా ఖర్చుపెట్టి చేపట్టిన సామాజిక, ఆర్థిక, కులగణన సర్వేలో సేకరించిన కులలెక్కలను పనికిరానివిగా తేల్చి మూలనపడేయటమే ఇందుకు నిదర్శనం. నిజానికి అప్పటి కులలెక్కల్లో తలెత్తిన చిక్కుముడులను విప్పి సమాచారాన్ని అందుబాటులో ఉంచటం అసాధ్యమేమి కాదు. రాజకీయ సంకల్పం లేకపోవటంతో అది పరిష్కరించలేని చిక్కుముడిగా మారిపోయింది.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ నిర్వహణ ఏర్పాట్లు తదితర అంశాలపై మంగళవారం సీఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, ఆయా విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు. బుధవారం మౌలిక వసతులు, అభివృద్ధిపై సీఎంతో పాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. సంబంధిత విభాగాల అధికారులు పాల్గొంటారు. నవంబర్ 28న విద్య, యువజన సంక్షేమంపై సాయంత్రం 4 గంటలకు సీఎంతో పాటు మంత్రులు వాకాటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, సంబంధిత విభాగాల అధికారులతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు టూరిజం, టెంపుల్ టూరిజంపై మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ సంబంధిత అధికారులతో సమీక్షిస్తారు. నవంబర్ 29 వ్యవసాయం, సంక్షేమ విభాగాలతో సాయంత్రం 4 గంటలకు: మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులుతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్ పాల్గొంటారు. నవంబర్ 30న ఆరోగ్య రంగంపై సీఎంతో పాటు మంత్రి దామోదర్ రాజనరసింహ సంబంధిత అధికారులు పాల్గొంటారు.

# చెక్ డ్యామ్ కూల్చివేత ఇసుక మాఫియా పనే

మొదటిపేజీ తరువాయి

గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూడా కులలేదని.. పేల్చారని ఇక్కడి రైతులే చెప్తున్నారన్నారు. ఇసుక మాఫియానే కూల్చివేసిందని, కాంగ్రెస్ పాలనలో వేల కొద్ది లారీల్లో ఇసుక తరలిస్తున్నారన్నారు. రాత్రికి రాత్రి చెక్ డ్యామ్ పేల్చేశారని.. భోజన్నపేటలో హుస్సేన్ మియావాగుపై చెక్ డ్యామ్ పేల్చివేస్తుంటే రైతులే పట్టుకున్నారన్నారు. అప్పుడు రైతులే కేసులు పెట్టారని.. పోలీసులు ఇప్పటివరకు దోషులను పట్టుకోలేదని ఆరోపించారు. తాజాగా మరో చెక్ డ్యామ్ పేల్చారని.. అప్పుడే పోలీసులు దోషులను శిక్షిస్తే.. ఈ రోజు గుంపుల చెక్ డ్యామ్‌కు ఈ పరిస్థితి రాకుండేదన్నారు. ఈరోజు వరకు పోలీసులు వాళ్లను పట్టుకోలేదని.. మూడు రోజులు అయిన ఇక్కడి పేల్చువేత దోషులను పోలీసులు పట్టుకోలేకపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లను కాపాడుతుందని.. ఆనాడు గుండాలను అరెస్ట్ చేస్తే ఈ రోజు ఇక్కడి చెక్ డ్యామ్ పేల్చకపోయేవాళ్లని.. హైదరాబాద్‌లో ఇండ్లు, ఇక్కడ చెరువులు, చెక్ డ్యామ్‌లు కూలగొడుతున్నారన్నారు. కేసీఆర్ కట్టుడు.. కాంగ్రెసోళ్ల కూలగొట్టుడని.. మానేరు నది మీద చెక్ డ్యామ్‌లు కట్టి సస్యశ్యామలం చేశామన్నారు. పొంగులేటి శ్రీనివాస్‌కు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ కట్టిందని.. చర్యలు తీసుకోవాలంటే పొంగులేటిపై తీసుకోవాలన్నారు. రాఘవ కంపెనీని బ్లాక్ చేయాలన్నారు. పొంగులేటి నుంచి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 6 లక్షల ఎకరాలు నీళు ఇస్తామని ఉత్తమ్ కుమార్ చెప్పిండని.. ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. కమిషన్ల పేరిట కాలయాపన చేస్తున్నారని.. రెండేళ్లు అయిన కాళేశ్వరం రిపేర్ చేయడం లేదని.. కాళేశ్వరం కింద ఉన్న కాలువలు తవ్వడం లేదన్నారు. కాలువలు తవ్వితే కేసీఆర్‌కు పేరు వస్తుందని రైతును గోసపెడుతున్నారన్నారు. కాళేశ్వరం కూలిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని.. మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్‌కు తీసుకుపోతున్న నీళ్లు కాళేశ్వరంవికావా అంటూ ప్రశ్నించారు. ఈ బ్లాస్టింగ్స్ చూస్తే కాళేశ్వరం కూడా పేల్చారని అనుమానం వస్తుందన్నారు. పెద్దపల్లిలో జిలిటెన్ స్టిక్స్‌తో కాంగ్రెస్ నాయకులు రెడ్ హ్యాండెడ్‌గా దొరికారని.. ఇసుక మాఫియాతో రూ.24 కోట్లు రికవరీ చేయాలన్నారు. ఎండాకాలం లోపే చెక్ డ్యామ్ నిర్మించాలని.. ఇసుక మాఫియాలో మంత్రుల వాటా ఉందని.. రాత్రిపూట పెద్దశబ్దం వినపడిందని అని మత్స్యకారులు చెప్తున్నారన్నారు. లక్ష క్యూసెక్కుల వరద వస్తే కూడా ఈ చెక్ డ్యామ్ చెక్కు చెదరలేదన్నారు. కూలితే రాత్రే ఎందుకు కూలింది? కూలలేదు కూల్చారు అంటూ ఆరోపించారు. కాంగ్రెస్‌కు రైతుల కన్నా ఇసుక మాఫియా ముఖ్యమన్నారు. టెర్రరిస్టులు కూడా ఇలాంటి పనులు చేయరని, టెర్రరిస్టులకు మించిపోయారని.. ఇసుక మాఫియా దోషులను శిక్షించకుంటే రాష్ట్రంలో మరిన్ని చెక్ డ్యామ్‌లు పేలుస్తారన్నారు. కేసీఆర్‌పై కోపంతో రాష్ట్ర రైతుల నోట్లో మట్టికొడుతున్నారని.. కాళేశ్వరం కూలిందని రేవంత్‌రెడ్డి అంటున్నాడని.. కాళేశ్వరంలో భాగంగా కట్టిన మల్లన్న సాగర్ నుంచి రూ.8వేల కోట్లతో హైదరాబాద్‌కు పైపులైన్ వేస్తా అంటున్నాడన్న హరీశ్‌రావు.. మల్లన్న సాగర్ ఎవరు కట్టారు నీ తాత కట్టిండా..? కేసీఆర్ కాదా? అంటూ ప్రశ్నించారు. ఇసుక మాఫియాపై ఉన్నత స్థాయి విచారణ జరగాల్సిందేనన్నారు. నిందితులు ఎవరైనా వారి నుంచి రూ.24కోట్లు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకునోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వివరాలు వెల్లడించారు. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ నేటి నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాం. కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే విధించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారు. 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు నిర్వహిస్తాం అని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. గురువారం నుంచి తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు పోలింగ్ జరగనుండగా.. మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు.

## చెక్ డ్యామ్‌లపై విజిలెన్స్ విచారణ ఏమైంది?: సీఎం రేవంత్‌రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ

మొదటిపేజీ తరువాయి



తనుగుల-గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూలడమే ఇందుకు నిదర్శనమన్నారు.

"భారత రాష్ట్ర సమితి పాలనతో కమీషన్లకు కక్కుర్తి పడి నాణ్యతను గాలికొదిలేయడం వల్లే ఈ దుస్థితి వచ్చింది. గత ప్రభుత్వం హయాంలో చెక్ డ్యామ్‌లను నిర్మించిన కాంట్రాక్టర్లు కాంగ్రెస్ వాళ్లే. చెక్ డ్యామ్‌ల నిర్మాణం, నిధుల చెల్లింపులపై మీరు ఆదేశించిన విజిలెన్స్ విచారణ ఏమైంది? ఆనాడు బాధ్యులపై చర్యలు తీసుకొని దిద్దుబాటు చర్యలు తీసుకొని ఉంటే తనుగుల-గుంపుల చెక్ డ్యామ్ కూలేది కాదు. తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ డ్రామాలాడుతున్నాయి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే చెక్ డ్యామ్‌ల నిర్మాణాల్లో అక్రమాలు, కూలిపోవడంపై విచారణ జరిపించాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారి ఆస్తులు జప్తు చేసి ఆ సొమ్ముతోనే మళ్లీ డ్యామ్‌లు నిర్మించాలి" అని బండి సంజయ్ లేఖలో పేర్కొన్నారు.

# రూ.2,500 కోట్ల డ్రగ్స్ రాకెట్‌లో నిందితుడు.. దుబాయ్‌లో చిక్కాడు!

మొదటిపేజీ తరువాయి

అక్కడ ఒక గిడ్డంగిలో దాచి సరఫరా చేయాలని చూశారు. ఈ భారీ స్మగ్లింగ్ వెనుక ఉన్నది ఠాకూరే అని దర్యాప్తులో తేలింది.

ఇటీవల దిల్లీలో రూ.282 కోట్ల విలువైన 'మెథ్' డ్రగ్స్‌ను కూడా ఎన్‌సీబీ స్వాధీనం చేసుకుంది. ఈ కేసులో కూడా పవన్ ఠాకూర్ హస్తం ఉన్నట్లు అధికారులు తెలిపారు. అతడు చాలా కాలంగా హవాలా, మనీ లాండరింగ్ వ్యాపారాలు కూడా చేస్తున్నట్లు గుర్తించారు. మొదట్లో దిల్లీలో హవాలా ఏజెంట్‌గా పని చేశాడు. ఆ తరువాత తనకున్న పరిచయాలతో అక్రమ వ్యాపారాన్ని పెద్ద ఎత్తున డ్రగ్స్ స్మగ్లింగ్‌కు విస్తరించాడు.

డ్రగ్స్ వ్యాపారంలో వచ్చిన నల్లధనాన్ని హవాలా వ్యవస్థ ద్వారా దాచిపెట్టేవాడు. ఇందుకోసం క్రిప్టోకరెన్సీ లావాదేవీలుబీ భారత్, చైనా, సింగపూర్, హాంకాంగ్, యూఏఈలలో బినామీ కంపెనీలను ఉపయోగించినట్లు ఆధారాలు లభించాయి. ఠాకూర్ సిండికేట్ దాదాపు రూ.681 కోట్లను నకిలీ దిగుమతి-ఎగుమతి పత్రాలు, క్రిప్టో బదిలీలు, తప్పుడు ఆర్థిక నివేదికల ద్వారా మనీ లాండరింగ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా గుర్తించింది.

భారత్ నడినెత్తిన బూడిద మేఘం.. విమాన ఇంజిన్లకూ డేంజర్..!

గతేడాది దిల్లీలో డ్రగ్స్ పట్టుబడడం, తన ఐదుగురు అనుచరులను అరెస్ట్ చేయడంతో ఠాకూర్ తన కుటుంబ సభ్యులతో కలిసి దుబాయ్‌కు పారిపోయాడు. అక్కడి నుంచి కూడా తన స్మగ్లింగ్, మనీ లాండరింగ్ నెట్‌వర్క్‌ను నడిపాడు. ఈ క్రమంలో దుబాయ్‌లోని ఖరీదైన 'దుబాయ్ హిల్స్ ఎస్టేట్'లో ఒక విల్లా సహా అనేక ఆస్తులు, లగ్జరీ కార్లు కూడా కొనుగోలు చేశాడు.

పవన్ ఠాకూర్‌పై అంతర్జాతీయ స్థాయిలో చర్యలు తీసుకోవడానికి ఎన్‌సీబీ సెప్టెంబర్‌లో ఇంటర్నేషనల్ సిల్వర్ నోటీస్ జారీ చేసింది. దీని వల్ల నిందితుడి ఆస్తులు, వ్యాపారాలు, ఆర్థిక కార్యకలాపాలను అంతర్జాతీయ చట్టాల ప్రకారం గుర్తించవచ్చు. దర్యాప్తు సంస్థలు అనేకసార్లు సమన్లు జారీ చేసినప్పటికీ అతడు హాజరు కాలేదు. దీంతో దిల్లీలోని పటియాలా హౌస్ కోర్టు అతడిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.

# నగరంలో ఉన్న విలువైన భూములు హాంఫట్

మొదటిపేజీ తరువాయి

సిఎం రేవంత్ రెడ్డి అవినీతి కోసమే హిల్ట్ పాలసీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ అని అన్నారు. విద్యార్థులు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతూ రేవంత్ సర్కార్ హిల్ట్ పాలసీకి నిర్ణయం తీసుకుందని కేటీఆర్ అన్నారు. ఒకప్పుడు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన భూములను ప్రైవేటు వ్యక్తులు అపార్ట్‌మెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతినిస్తోందని తెలిపారు. దాదాపు 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నారని కేటీఆర్ తెలిపారు. దాదాపు ఆ భూములన్నింటికీ రేవంత్ సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు. లక్షన్నర గజం విలువ చేసే భూమికి 10 వేలు కడితే చాలని పాలసీ తెచ్చారని తెలిపారు. పారిశ్రామిక వాడల భూములను అమ్మి 4-5లక్షల కోట్ల కుంభకోణం చేయాలని చూస్తున్నాడని అన్నారు. అంబానీ, అదానీలను ఒకే దెబ్బకు క్రాస్ చేయాలని రేవంత్ రెడ్డి స్కెచ్ వేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి మనుమలు, మునిమలు కూర్చొని తిన్నా కూడా అరిగిపోని ఆస్తిని వెనకేసుకోవాలని ఈ స్కామ్‌కు తెరతీశాడని చెప్పారు. 50-60 ఏళ్లుగా హైదరాబాద్‌లో 21 పారిశ్రామికవాడలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజల భూములు తీసుకుని ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చిందని చెప్పారు. నగరం విస్తరిస్తున్న కొద్దీ పరిశ్రమలు మధ్యలోకి వచ్చాయని తెలిపారు. మేం అధికారంలో ఉన్నప్పుడు కూడా పారిశ్రామిక భూముల రెగ్యులరైజేషన్ ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీలు ఏర్పాటు చేయాలని సూచించామని చెప్పారు. అందుకే మేం గ్రిడ్ పాలసీ తీసుకొచ్చామని చెప్పారు. గతంలో 50 శాతం ఐటీ ఆఫీసులకు, 50 శాతం ఇతర అవసరాల కోసం ప్రభుత్వానికి తగిన ఫీజులు కట్టినంకనే అవకాశం ఇచ్చామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రైవేటు వ్యక్తుల లాభం కోసం ధారాదత్తం చేస్తోందని అన్నారు. భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హిల్ట్ పాలసీపై కౌన్సిల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు నిలదీశారని కేటీఆర్ గుర్తుచేశారు.తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపు కోర్టు ఆపింది.. మిగతావి ఎవరు ఆపారని ప్రశ్నించారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికీ న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. ముస్లింలకు 4 వేల కోట్లు బడ్జెట్‌లో పెడతామని.. పెట్టలేదని మండిపడ్డారు.తెలంగాణపై బీఆర్ఎస్‌కు ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని కేటీఆర్ అన్నారు. తెచ్చిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని పేర్కొన్నారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. కాంగ్రెస్ అరాచకాలపై విద్యార్థి రణభేరీ మోగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నాయకులు సమాజం నుంచి వస్తారు.. నాయకుల చుట్టూ తిరిగితే నాయకులు కారని వ్యాఖ్యానించారు.

# జీహెచ్ఎంసీ విస్తరణకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి



అంతేకాకుండా మరో డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు.

క్యాబినెట్ మరిన్ని నిర్ణయాలు

2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలు

పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడుల ఆహ్వానం

కొత్త పరిశ్రమలకు సొంతగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి

ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం

పాల్వంచ, మక్తల్‌లోనూ ప్లాంట్ల నిర్మాణ అవకాశాలపై పరిశీలన

హైదరాబాద్‌ను 3 సర్కిళ్లుగా విభజించి భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు

భూగర్భ విద్యుత్ వ్యవస్థతోపాటు టీఫైబర్ కేబుళ్ల ఏర్పాటు

భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపు

ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్‌కు 40 ఎకరాలు కేటాయింపు

జూబ్లీహిల్స్‌తోపాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటు

తెలుగు-వెలుగు
బుధవారం నవంబర్ 26 2025

# అక్రమ కట్టడాలకు కట్టడి లేదా ...!!

- అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు
- అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ దుండిగల్
- సెటిల్మెంట్ దందాకు తెరతీసిన టౌన్ ప్లానింగ్
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని డిప్యూటీ కమిషనర్ ...
- చర్యలకు ముందుకు రాని టౌన్ ప్లానింగ్ విభాగం
- కూల్చివేతలకు సీజింగ్ కు వావానం లేదంటు బుకాయింపు
- ఆకాశమే హద్దుగా భవన నిర్మాణాలు
- నిర్మాణదారులకు అండగా అధికారం ...
- ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టిన అధికారులు.



**తెలంగాణ తెలుగు వెలుగు మేడ్చల్ జిల్లా రిపోర్టర్..**

దుండిగల్ మున్సిపల్ లో అవినీతి అంతకంత పెరుగుతుంది. దుండిగల్ మున్సిపల్ పరిధిలో పదుల కొది అక్రమ నిర్మాణాలు వేలుస్తున్న అటువైపు కన్నెత్తి చూడకుండా అధికారులు మాత్రం మామూలు మత్తులో జోగుతున్నారు. దుండిగల్ మున్సిపల్ లో పనిచేసే టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నారా ఈ సెక్షన్ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చైన్మెన్లు ఆడింది ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారు. బిల్డర్ వద్ద దొరికిన కాడికి దోచుకుంటున్నారని విమర్శలు



తలెత్తుతున్నాయి. విధులకు హాజరైన తమ వస్తువులు పనులు నిమ్మంగా



అవుతారే తప్ప ప్రయోజనాలపై దృష్టి పెట్టారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. సాకులు వెతకడం సహజం ఏదైనా చేయాలని సంకల్పిస్తే ఎన్ని అడ్డంకులు ఉన్నా అది అధిగమించి సాధించడం సహజం...

అధికారులు ఒత్తిడి చేస్తే కుంటి సాకులు వెతుకుతూ కాలయాపన చేస్తున్న వైనం వెలుగు చూసింది. ఇది దుండిగల్ జోన్ మల్లంపేట సర్కిల్ పరిధిలో జరుగుతున్న సాగుతున్న అక్రమ కట్టడాలను కట్టడి చేయాల్సిన అధికారులు మినవేషాలు లెక్కిస్తున్నారని స్పష్టం అవుతుంది...
దుండిగల్ సర్కిల్ గండిమైసమ్మలో అక్రమ దందాలు షెడ్లు బిల్డింగులు కట్టడం జరుగుతుంది.
అవుట్ సోర్సింగ్ సిబ్బంది. టౌన్ ప్లానింగ్ అధికారులు, కమిషనర్ మూడు పువ్వులు ఆరు కాయలు అన్నచందంగా జోరుగా సాగుతున్న వారి దందా అని మండిపడుతున్నారు. దుండిగల్ లో అడ్డగోలుగా నిర్మాణం జోరుగా సాగుతున్నాయి డివిజన్ పరిధిలోను ప్రమాదం గండి మైసమ్మ మల్లంపేట్ చర్చి గాగిలాపూర్ బరంపేట్ దుండిగల్ సర్కిల్ లో ఎక్కడ చూసినా అక్రమ దందా జరుగుతుందనీ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకో వడం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి టౌన్ ప్లానింగ్ అధికారులపై తక్షణమే చెరువు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.



## మక్త మహబూబ్ పేటలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం...

### ప్రత్యేక పూజలు చేసిన వద్దేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



మియాపూర్ మక్కా మహబూబ్‌పేట్ హనుమాన్ ఆలయం వద్ద మాన్య శ్రీ అరుణ్ గురుస్వామి కరకమలములచే, పులిపలుపుల ప్రసన్న రాజేష్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ మహోత్సవం ఎంతో వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ మహోత్సవానికి రాజేష్ గౌడ్ ఆత్మీయ ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు (గురుస్వామి) హాజరై అయ్యప్ప స్వామి వారి దివ్య దర్శనాన్ని గావించారు. అనంతరం త్రిధ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులైనారు. అయ్యప్ప స్వామి సాధన, భక్తి మార్గం మనలో నీతి, నిబద్ధత, క్రమశిక్షణలను పెంపొందిస్తుంది. సామాజిక సౌభ్రాత్రుత్వం, సేవాభావం, ధార్మిక విలువల పరిరక్షణకు ఇటువంటి పూజలు పెద్ద స్థాయిలో జరగడం ఎంతో శుభపరిణామం" అని గురుస్వామి రాజేశ్వరరావు తెలియజేశారు.

## సూరయ్య భౌతికకాయానికి ఎమ్మెల్యే నివాళులు



అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నల్లమిల్లి సూరారెడ్డి(నల్లమిల్లి సూరయ్య) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. సూరయ్యకు భార్య, కుమారుడు,కుమార్తె,మినుములు,ముని మనుమలు ఉన్నారు. కాగా బుధవారం అనపర్తి లో సూరయ్య భౌతికకాయానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నల్లమిల్లి మూలా రెడ్డి సతీమణి సత్యవతి నివాళు లర్పించారు. సూరారెడ్డి మృతి పట్ల పలువురు సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## విస్తృత స్థాయి సమావేశంలో అనపర్తి యువ నేతలు

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి/తణుకు):**



తణుకు లో జరిగిన వైసిపి ఉభయ గోదావరి జిల్లాల యువజన విభాగం విస్తృత స్థాయి సమావేశంలో అనపర్తి నియోజకవర్గం కు చెందిన పార్టీ రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి నల్లమిల్లి విజయ రెడ్డి, అనపర్తి నియోజకవర్గ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు నల్లమిల్లి దుర్గా రెడ్డి (ఆర్కే) పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లమిల్లి విజయ రెడ్డి, దుర్గారెడ్డి మాట్లాడుతూ సమావేశంలో పార్టీ యువజన విభాగాన్ని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్, యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కారుమూరి సునీల్ కీలక సూచనలు చేసినట్టు తెలిపారు. గ్రామస్థాయి కమిటీల ఏర్పాటు ద్వారా యువతను ఆకర్షించి రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి కన్నా విజయానికి కృషిచేసి మరోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేయడానికి కృషి చేయాలని సూచించినట్టు విజయ రెడ్డి, దుర్గారెడ్డి తెలిపారు. సమావేశం అనంతరం జక్కంపూడి రాజా, కారుమూరి సునీల్ ను ప్రత్యేకంగా కలిసి పలు విషయాలపై చర్చించినట్టు విజయరెడ్డి, దుర్గారెడ్డి తెలిపారు.

## మూలారెడ్డి బస్సు షెల్టర్ ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు-వెలుగు, తూ గో జిల్లా ప్రతినిధి(అనపర్తి/పెదపూడి)**





స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డి 55 ఏళ్ళు రాజకీయంలో ఉండటమే గాక రాష్ట్రంలోనే పేరు ప్రఖ్యాతులు గాంచిన మహోన్నత మహానేత గా పేరొందారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రం పెదపూడి లో పుట్టా గంగాధర్ చౌదరి, ఆరుమిల్లి అమ్మన్న చౌదరి నేతృత్వంలో నల్లమిల్లి మూలారెడ్డి పేరు తో నిర్మించిన బస్టాండ్ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి మృతి చెందే వరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ మృతి చెందిన మహోన్నత వ్యక్తి నల్లమిల్లి మూలారెడ్డి పేరుమీద నిర్మించిన బస్ షెల్టర్ ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నేతలు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## రైతులు తొందర పడి ధాన్యం తక్కువ ధరకు అమ్ముకోవద్దు: మంత్రి నాదెండ్ల

**- నియోజకవర్గంలో రూ.700 కోట్లతో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు: ఎమ్మెల్యే నల్లమిల్లి**

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి/బలభద్రపురం):**

రైతులు నమ్మకంతో ప్రభుత్వానికి ధాన్యం అమ్మాలని గత ఏడాది 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తే ఈ ఏడాది 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఆహార,పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం లో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ,రెవెన్యూ, పౌర సరఫరాల శాఖలు కలిసి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారని ఏ రైస్ మిల్లుకు అమ్మాలో ఎంత రేటు పెట్టాలో వారే నిర్ణయించే వారని ఆయన అన్నారు. త్వరలో రైతులు పంటలను కాపాడుకోవడం కోసం టార్పాలిన్లు కూడా ఉచితంగా అందజేయనున్నామని ఇప్పటికే సంచల కొరత లేకుండా చేయగలిగామని






మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఇన్ని ఆర్థిక ఇబ్బందుల్లో కూడా కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యం లో రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి కోరారు. తొందరపడి తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోవద్దని సూచించారు. అనపర్తి నియోజకవర్గంలో 93 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని చెప్పడం జరిగిందని ప్రతి బస్తా కొనుగోలు చేస్తామని మాట ఇస్తున్నానని మంత్రి నాదెండ్ల అన్నారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మంత్రి నాదెండ్ల మనోహర్ అత్యద్భుతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా సాగేందుకు అన్ని విధాలా చర్యలు చేపట్టారని రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే వారి అకౌంట్లో సొమ్ము జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న బకాయిలు 1654 కోట్లు రెండు దఫాలుగా రిలీజ్ చేయడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి చెప్పారు. జనసేన పార్టీకి గ్రామ గ్రామాన ఒక స్ట్రక్చర్ ఏర్పడడానికి ప్రధాన కారణం నాదెండ్ల మనోహర్ అని ఎమ్మెల్యే ప్రశంసించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం తో నియోజకవర్గంలో రూ.700 కోట్ల తో సంక్షేమ, అభివృద్ధి పథకాలు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు,కూటమి నేతలు పాల్గొన్నారు.

## సిపిఐ అశ్వరావుపేట మండల సమితి

**- అశ్వరావుపేట మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను వెలికి తీయాలి సిపిఐ డిమాండ్**
**- సర్వే నెంబర్ 1228 లో భూస్వాముల ఆధీనంలో ఉన్న వందల ఎకరాల భూమిని వెలికి తీయాలి**
**- తుపాకుల ఫ్యాక్టరీ కి కేటాయించిన భూములు ఏమయ్యాయి ??**
**- 8వ రోజుకు చేరిన నిరసన దీక్ష**





పేదల ఇళ్లను కూల్చేసిన దుర్మార్గపు చర్యకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసన దీక్ష 8వ రోజుకు చేరింది. ఈ నిరసన దీక్షలో సిపిఐ నాయకులు కార్యకర్తలు, వివిధ ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. అశ్వరావుపేట రెవెన్యూ మోజ లోని సర్వేనెంబర్ 1228 లో గల కొన్ని వందల ఎకరాల భూములు భూస్వాముల ఆధీనంలో ఉన్నవి. పేదవాళ్లు నిర్మించుకున్న గుడిసెలను కూల్చే బదులు భూస్వాముల ఆధీనంలో ఉన్న భూములను వెలికి తీసి ఆ భూములను ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించవచ్చునని సిపిఐ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. గతంలో తుపాకుల ఫ్యాక్టరీకి కేటాయించిన భూమి ఏమైందో అధికారులు సమాధానం చెప్పాలి అన్నారు. వాటన్నిటి లెక్కలు బయటకు తీయాలని అన్నారు. అదేవిధంగా అశ్వరావుపేటలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఉస్వాముల ఆధీనంలో ఉన్నవి అని వాటిని వెంటనే వెలికి తీయాలని, లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమంగా తరలి ప్రజా పోరాటంగా ముందుకు వెళతామని సిపిఐ శ్రేణులు అంటున్నాయి.
ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు , కార్యకర్తలు , ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఏసీపి పై విచారణ జరపాలి రాయగిరి సాయి రామ్

**శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారి వెంకట రమణపై తక్షణమే విచారణ జరపాలి.**

విజిలెన్స్ అధికారులు,అవినీతి నిరోధక శాఖ అధికారులు దీనిపై దృష్టి సారించాలి.
ఇటీవల కాలంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న టౌన్ ప్లానింగ్ అధికారి వెంకట రమణ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ ఫిర్యాదులను బేఖాతరు



చేస్తున్నాడు అదే విధంగా అక్రమ నిర్మాణదారులకు అండగా ఉంటూ అక్రమార్జనకు పాల్పడుతున్నట్టు పలు వార్తా కథనాలు కూడా వస్తూ ఉండటం కూడా గమనార్హం కావున అవినీతి నిరోధక శాఖ, జీ హెచ్ ఎం సి విజిలెన్స్ అధికారులు జోనల్ కమిషనర్ తనపై చట్టపరమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీజేపీ యువనేత రాగిరి సాయిరాం గౌడ్ డిమాండ్ చేస్తున్నారు

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం నవంబర్ 26 2025

# బాల్యవివాహాల నివారణ చట్టంపై అవగాహన

## – మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి తులసి



**కామారెడ్డి తెలుగు వెలుగు**

పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల అవరణలో బాల్యవివాహాల నివారణ చట్టంపై మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి తులసి మాట్లాడుతూ..బాల్యవివాహాలు తీవ్రమైన సామాజిక సమస్య అని, చిన్నారుల భవిష్యత్తును దెబ్బతీసే చర్య అని ఆమె అన్నారు. బాల్య వివాహ చట్ట ప్రకారం బాల్యవివాహాలు నేరమని, వాటిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సిన అవసరం ఉందాని అన్నారు.చిన్నారులు ఏదైనా ప్రమాదంలో ఉన్నప్పుడు, సహాయం అవసరం ఉన్నప్పుడు, ఏవైనా సమస్యలు, వేధింపులు, అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే 1098 చిన్నారుల సహాయ టోల్ ఫ్రీ నంబర్ కు సంప్రదించాలి అని ఆమె సూచించారు. విద్య, భద్రత, ఆరోగ్యం వంటి అంశాలపై వారికి అవగాహన కల్పించారు. చిన్నారుల హక్కుల పరిరక్షణలో సమాజం కలిసి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ నుండి సంధ్య చైల్డ్ హెల్ప్ లైన్ నుండి స్వరూప , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనే ఆనందానికి నిలయం...

## – ప్రధానోపాధ్యాయురాలు అరుణ జ్యోతి



**కామారెడ్డి తెలుగు వెలుగు**

విద్యార్థులు చిన్న నాటి నుంచే ఆధ్యాత్మిక విషయాలను అలవర్చుకోవాలని, ఆధ్యాత్మిక చింతనే ఆనందానికి నిలయమని బేగంపూర్ తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ జ్యోతి అన్నారు. పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని పాపనేశ్వర్ మందిరంను సందర్శించి మందిరం చరిత్ర,ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# మహిళా సంఘాలకు 72 లక్షల వడ్డీరహిత రుణాల చెక్కుల పంపిణీ



**బెజ్జంకి, తెలుగు వెలుగు**

మానకొండూర్ నియోజకవర్గ పరిధిలో మహిళా శక్తీకరణకు ప్రభుత్వము అందిస్తున్న సహాయ పథకాలలో భాగంగా మంగళవారం మానకొండూరులో వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ ఘనంగా జరిగింది. మహిళా సంఘాలను ఆర్థికంగా స్వావలంబన దిశగా తీసుకెళ్లేందుకు లక్ష్యంగా నిర్వహించిన ఈ సందర్భగా బెజ్జంకి మండలంలోని 681 సంఘాలకు రూ. 72 లక్షల విలువైన చెక్కులను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ అందజేశారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంలో మహిళా సంఘాల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఆర్థికంగా బలపడిన మహిళలు కుటుంబాల అభ్యున్నతికి, గ్రామాల అభివృద్ధికి మూలస్తంభాలవుతారని ఆయన అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో పరశురాములు, మండల సమాఖ్య అధ్యక్షురాలు రేవోజు శైలజ, అలాగే వివోఎల అధ్యక్షులు స్వరూప, శోభ, లక్ష్మి పాల్గొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నిధుల మంజూరుతో తమ వ్యాపారాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలను మరింత విస్తరించుకోవడానికి వీలు కలిగిందని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని మరింత మంది మహిళలు ఆత్మనిర్భరత వైపు ముందుకు సాగుతారని సంఘాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

# 76వ రాజ్యాంగ పోస్టర్ ఆవిష్కరణ


**యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు**



భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం 76 సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా పోస్టర్ ను మంగళవారం ఆవిష్కరించారు. ఓసీపీ-1 లో సైట్ ఆఫీస్ కార్యాలయంలో ఈ పోస్టర్ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 26 నుండి డిసెంబర్ 6 వరకు రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం బొంకూరు మధు తెలిపారు. ఈ వేడుకల్లో సింగరేణి ఉద్యోగస్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణలో కన్వీనర్ పులిమోహన్, ఆకునూరి బాలాంకూస్ తదితరులు పాల్గొన్నారు.

# కనీస పరిజ్ఞానం లేకుండా మాట్లాడడం తగదు

**కోరుట్ల, తెలుగు వెలుగు**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ కనీస పరిజ్ఞానం లేకుండా మాట్లాడడం తగదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మట్లాడుతూ తాను, తన కుటుంబ అవసరాలను రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వారా తీర్చుకోగలిగానని, హైదరాబాదులో రియల్ ఎస్టేట్ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడితే, రియాల్ ఎస్టేట్ వ్యాపారి రేవంత్ రెడ్డి అంటూ ఎలాంటి అవగాహన లేని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కించపరిచినట్లు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి రాజకీయ పరిజ్ఞానం లేదని, ప్రజా సమస్యల పట్ల అవగాహన లేదని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ మాదిరిగా దొంగ పాస్పోర్టులు సృష్టించి, ప్రజలను అక్రమంగా విదేశాలకు పంపినట్లు కాదన్నారు. స్థిరాస్తి వ్యాపారానికి చట్టబద్ధత ఉందని, ఈ విషయంపై కనీస అవగాహన లేకుండా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడడం శోచనీయమన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## – జిల్లా అదనపు కలెక్టర్





**కోరుట్ల, తెలుగు వెలుగు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాజాగౌడ్ అన్నారు. నియోజకవర్గ స్థాయి వడ్డీ లేని రుణాల పంపిణీని కార్యక్రమాన్ని కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో గల రైతు వేదికలో మంగళవారం ప్రాంభించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ రాజాగౌడ్ మట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. పెట్రోల్ బంక్ లు ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్ లు, స్కూల్ యూనిఫామ్ లు కుట్టడం వంటి పనులను మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిందన్నారు. వడ్డీలేని రుణాల పంపిణీ పై మహిళలందరికి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ప్ ఆద్వర్యంలో కోరుట్ల నియోజకవర్గంలోని 2766స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 2కోట్ల 58లక్షల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జివాకర్ రెడ్డి, ఎంపిడివో రామకృష్ణ, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సమాఖ్య సభ్యులు, సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ కు నగదు బహుమతి అందించిన డి ఎస్పీ

**కొడిమ్యాల తెలుగు వెలుగు**



జగిత్యాల జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ వద్ద కానిస్టేబుల్ రైటర్ గా పనిచేస్తున్న అమిరిశెట్టి జలంధర్ కు మంగళవారం జగిత్యాల జిల్లా డిఎస్పి రఘు చందర్ నగదు బహుమతి ఇచ్చి అభినందించారు సైబర్ క్రైమ్ కు సంబంధించి ఉద్యోగరీత్యా ప్రతిభ చూపినందుకుగాను ఈ నగదు బహుమతి అందించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని బాధ్యతలు సమర్థంగా నిర్వహించాలని ఈ సందర్భంగా డిఎస్పి పేర్కొన్నారు. కార్యక్రమంలో రూరల్ సీ ఐ సుధాకర్ ఉన్నారు.

# ఘనంగా అయ్యప్ప ఆలయంలో పూర్ణాహుతి



**యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు**

పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ 24 వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం మహా పూర్ణాహుతి నిర్వహించారు. ముందుగా ఆలయంలోని గణపతి సుబ్రహ్మణ్యస్వామికి అయ్యప్ప స్వామికి మూలవిరాట్లకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయ గురుస్వామి అద్దంకి సారంగా చారి, ఆలయ అర్చకులు దేవి ప్రకాష్ పాండే, వైదిక నిర్వహణ అర్చకులు ఖండవల్లి ఆదిత్య శర్మ బృందంచే పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ శిఖరమునకు, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప స్వామి మూలవిరాట్లకు వివిధ మంగళ ద్రవ్యాలతో బల పంచామృతాలతో మహా అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయంలో మహా పూర్ణాహుతి నిర్వహించి తీర్థప్రసాదాలు చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములకు గురుస్వామి అద్దంకి సారంగ చారి దంపతుల వివాహ దినోత్సవం సందర్భంగా ఆలయంలో అన్నదాన ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాల్వ చంద్రశేఖర్ రెడ్డి, బీ. శంకర్ నాయక్, కండేం సురేష్, పోగుల వీరారెడ్డి, కొండిల్ల రాయమల్లు, వర్ధినేనీ సుధాకర్ రావు, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు ఒకరికి తీవ్ర గాయాలు...

**బెజ్జంకి, తెలుగు వెలుగు**



బెజ్జంకి మండలంలోని బెజ్జంకి క్రాసింగ్ వద్ద రాజీవ్ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అందించిన సమాచారం ప్రకారం కోహెడ మండలానికి చెందిన మైల శంకర్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా బెజ్జంకి క్రాసింగ్ వద్ద గుర్తు తెలియని కారు అతివేగంగా వచ్చి వెనుక నుండి కొట్టింది. ఈ ఘటనలో శంకర్ కు తీవ్ర గాయాలవగా 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సైన్సు పెయిర్ లో రాష్ట్ర స్థాయికి ఎంపిక

**తెలుగు వెలుగు కామారెడ్డి ప్రతినిధి**






పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎన్నికైనట్లు ప్రధాన ప్రధానోపాధ్యాయురాలు కమల తెలిపారు. శ్రీ నయన్ 10 తరగతి విద్యార్థి ఇన్స్పైర్ లో భాగంగా హెల్త్ ఐగిన్ స్మార్ట్ గ్లూ క్రమిటర్ మీటర్ వర్కింగ్ మోడల్ జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు నియమించబడ్డాడు. ఈ విజయం సాధించడానికి శ్రీ లక్ష్మణ్ ,సుదర్శన్ రెడ్డి, దత్తు, శ్రీనివాస్, రాజు, రవీందర్ ఉపాధ్యాయుల కృషి అమోఘం . విద్యార్థి రకరకాల సైన్స్ ఫెయిర్ పరికరాలను తయారుచేసి అందర్నీ ఆకట్టుకున్నాయి. తయారుచేసిన ప్రతిభను ఉపాధ్యాయులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు .సైన్స్ ఫెయిర్ ఎలా తయారు చేశామని వాటిపై అవగాహన కల్పించారు.

# కంప్యూటర్ విద్య పై దృష్టి సారించాలి

## – కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ అంబరీష్

**మంథని, తెలుగు వెలుగు**




ఆధునిక కాలంలో సాంకేతిక విద్యను ప్రతి విద్యార్థి దృష్టి సారించాలని రిటైర్డ్ ప్రిన్సిపాల్ శ్రీరంభట్ల అంబరీష్ అన్నారు. మంగళవారం మంథనిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో దాతలు అందజేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఈ కళాశాలలోనే ప్రిన్సిపల్ గా పనిచేసి పదవి విరమణ పొందాలని, తాను చిట్టచివరిసారిగా పనిచేసిన కళాశాలకు ఏదో ఒకటి చేయాలని ఉద్దేశంతో దాతలను సంప్రదించగా పది కంప్యూటర్లను అందజేశారన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సాంకేతిక రంగంలో దూసుకెళ్లాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ సలీం మాట్లాడుతూ తన గురువు గారైన అంబరీష్ విద్యార్థిలకు ఎంతో ఉపయోగకరమైన కంప్యూటర్లను అందించడంలో కీలక భూమిక పోషించారన్నరు. తమ కళాశాలకు కంప్యూటర్లు అందజేసిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ శ్రీరామబట్ల అనిరుద్, వ్యాపారవేత్త వడివేల్ సేవాచి, టెక్నికల్ ఇంజనీర్ ప్రశాంత్, ఒకటి రెండు ఒకటి రెండు ఒకటి రెండు రావుల తిరుమల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# పంటల సాగుపై మండల రైతాంగానికి అవగాహన సదస్సులు



**బెజ్జంకి, తెలుగు వెలుగు**

రానున్న వ్యవసాయ సీజన్ను దృష్టిలో పెట్టుకుని రైతులు ఏ పంటలు ఎంచుకోవాలి, ఏ విధమైన శాస్త్రీయ పద్ధతులు అనుసరించాలి, విత్తనాల ఎంపిక నుండి పురుగుమందుల వినియోగం వరకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించేందుకు మండల వ్యవసాయ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. రైతు నేస్తం కార్యక్రమం భాగంగా మంగళవారం మండలంలోని బెజ్జంకి, కల్లెపల్లి, బెగంపేట గ్రామాలలో గల రైతు వేదికల్లో హైద్రాబాద్లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి బి. సంతోష్ తెలిపారు.

ఈ సదస్సుల్లో శాస్త్రవేత్తలు వర్షాభావ పరిస్థితులు, వర్షపాతం అంచనాలు, మట్టి ఆరోగ్య కార్డుల ఆధారంగా పంటల ప్రణాళిక, రోగాలపురుగుల నియంత్రణ, అలాగే ప్రభుత్వం అందిస్తున్న వివిధ వ్యవసాయ పథకాలపై రైతులకు వివరాలు అందించారు. తాజా పరిశోధనలు, పంట దిగుబడిని పెంచే నూతన సాంకేతిక పద్ధతులపై కూడా రైతులకు అవగాహన కల్పించారు.

ప్రతి గ్రామ రైతు వేదికలో విస్తరణ అధికారులు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. పంటల ప్రణాళికలో శాస్త్రీయ దృక్పథం అవసరం ఉన్న ఈ సమయంలో ఇటువంటి సదస్సులు రైతులకు ఎంతో మేలు చేస్తాయని పాల్గొన్న రైతులు అభిప్రాయపడ్డారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తున్నందుకు వ్యవసాయ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యవసాయంలో మారుతున్న వాతావరణ పరిస్థితులు, మార్కెట్ ధోరణుల మధ్య రైతులు సరైన నిర్ణయాలు తీసుకునేందుకు ఈ అవగాహన ఎంతగానో ఉపయోగ పడతాయి.

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం నవంబర్ 26 2025

# మోగిన ఎన్నికల నగారా.. మండలంలో రెండవ విడత ఎన్నికల....

» ఈ నెల 30 నుండి నామినేషన్లు...
» డిసెంబర్ 14న ఎన్నికలు...




బెజ్జంకి, తెలుగు వెలుగు

రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల సందడి మళ్ళీ మొదలైంది. ఎన్నికల నగారా మోగడంతో ప్రజాస్వామ్య పండుగకు గ్రామాలన్నీ సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ మంగళవారం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. సిద్ధిపేట జిల్లాలో భాగమైన బెజ్జంకి మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలకు రెండవ విడతలో ఎన్నికలు జరగనున్నాయి.

అధికారుల వివరాల ప్రకారం ఈ నెల 30వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. గ్రామాల రాజకీయ లెక్కలు, స్థానిక సమీకరణాలతో అభ్యర్థులు తాము బరిలో నిలవడానికి సన్నాహక చర్యలు ముమ్మరం చేస్తున్నారు. నామినేషన్ దాఖలుకు సంబంధించి అధికారులు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయగా, భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయనున్నారు.

ఎన్నికల షెడ్యూల్ మేరకు డిసెంబర్ 14న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుంది. ఓట్ల లెక్కింపు పూర్తయ్యాక వార్డు సభ్యులుగా ఎన్నికైన వారిలో నుంచే అదేరోజు ఉపసర్పంచ్‌ను ఎన్నుకోనున్నారు. ఇందుకోసం సంబంధిత ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఎన్నికల నియమావళి అమలులో భాగంగా మంగళవారం సాయంత్రం నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. శాంతి భద్రతల పరంగా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించిన పోలీసులు అక్కడ పికేటింగ్, అదనపు పట్రోలింగ్, సిసి కెమెరాల పర్యవేక్షణ వంటి చర్యలను చేపట్టనున్నారు. ఎటువంటి అవాంఛనీయం సంఘటనలు చోటుచేసుకోకుండా అధికార యంత్రాంగం ముందస్తు ఏర్పాట్లన్నీ పూర్తిచేసిందని తెలిపారు.

సిద్ధిపేట జిల్లాలో జరుగుతున్న మూడు విడతల గ్రామపంచాయతీ ఎన్నికల్లో, బెజ్జంకి మండలంలో జరిగే రెండవ విడత ఎన్నికలు రాజకీయంగా కీలకంగా ఉండనున్నాయని స్థానిక నాయకులు భావిస్తున్నారు. గ్రామాల అభివృద్ధి, స్థానిక సమస్యలు, పాత వర్గ వివాదాలు వంటి అంశాలు ఈసారి ఎన్నికల పోరును మరింత రసవత్తరంగా మార్చనున్నాయి.

గ్రామాల్లో ఎన్నికల వేడి గట్టిగా రాజేసిన వేళ, అభ్యర్థులు ఇంటింటికీ పర్యటిస్తూ మద్దతు కోరి ప్రచారాన్ని వేగవంతం చేయనున్నారు. ప్రజలు కూడా తమ గ్రామ భవిష్యత్తును నిర్ణయించే నాయకులను ఎన్నుకునేందుకు ఉత్సాహంగా ముందుకొస్తున్నారు.

# ప్రజాభద్రత కోసం ఎల్లప్పుడూ ప్రజల మధ్య లో ఉండాలి

## – పెద్దపల్లి డీసీపీ రాంరెడ్డి

యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు

ప్రజాభద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల మధ్యలోనే ఉండాలని పెద్దపల్లి డీసీపీ భూక్య రాంరెడ్డి సూచించారు. మంగళవారం టూటౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించి మాట్లాడారు.

స్టేషన్‌లలో నమోదైన కేసుల వివరాలు, సమస్యలు, ప్రజల జీవన విధానం, ముఖ్యమైన ప్రాంతాలు, సంస్థలు, ప్రాజెక్ట్ లు, చట్ట వ్యతిరేకమైన కార్యకలపాలు, సిబ్బంది పనితీరు, ప్రజలతో పోలీసుల వ్యవహార శైలి వంటి అంశాలను వివరంగా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. ప్రజల భద్రత, శాంతి భద్రత



నిర్వహణ, నేరాల నియంత్రణ చర్యలు, స్టేషన్ పరిధిలోని సమస్యలు, పెండింగ్ కేసులు, లా అండ్ ఆర్డర్ అంశాలపై మాట్లాడారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డు నిర్వహణ, రిసెప్షన్ విధులు, పెట్రోలింగ్, బ్లూ క్లోట్స్ సిబ్బంది విధులు, డయాల్ 100 కాల్ స్పందన పై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాల పనితీరు, తదితర




అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు ఇచ్చారు. ప్రజాభద్రత కోసం ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ సమస్యలు తెలుసుకొని చట్టపరదిలో పరిష్కరిస్తూ ముందుండి క్షేత్ర స్థాయిలో సేవలందించాలని తెలిపారు.

డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, ఖని టూటౌన్ సీఐ ఎన్. ప్రసాద్ రావు, సిబ్బంది ఉన్నారు.

# కరీంనగర్ జిల్లాలోని 16 మండలాలలో తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక .

కరీంనగర్ తెలుగు వెలుగు నవంబర్ 25

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్)లి కాంప్లెక్స్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు చేపట్టిన సంఘం నూతన కార్యవర్గాల ఎన్నిక ప్రక్రియలో భాగంగా కరీంనగర్ జిల్లాలోని 44 స్కూల్ కాంప్లెక్స్ ల కన్వీనర్, కో కన్వీనర్ల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసుకొని నేడు జిల్లాలోని 16 మండలాలకు సంబంధించిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఎంపిక జిల్లా ఎన్నికల అధికారి శ్రీ అంబటి వేణు కుమార్ గారి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల జోనల్ ఇంచార్జ్ కుమ్మరి కుంట సుధాకర్ గారు జిల్లా సభ్యత్వ అభియాన్ ఇన్చార్జ్ వడ్నాల జగన్మోహన్ జిల్లా అధ్యక్షుడు కట్ట రాజేశ్వర్ ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు మండల జిల్లా రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు... ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లాలో తపస్ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారులు మరియు రాష్ట్ర, జిల్లా బాధ్యులు అభినందిస్తూ ఆకాంక్షించడం జరిగింది. వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల వివరాలు...




కరీంనగర్ గ్రామీణ మండలం బుర్ర నాగరాజు, చేరాల వెంకటేశ్వర్లు, కొత్తపల్లి కె మహేందర్, బొద్దుల సత్యనారాయణ, రామడుగు కే ఐలయ్య, ఎం ప్రేమ్చంద్రారెడ్డి, గంగాధర బోయిని శ్రీకాంత్, కుంట లచ్చయ్య, చొప్పదండి కొత్తకొండ సాయన్న, కే సత్యనారాయణ మూర్తి, గన్నేరువరం జి శ్రీనివాస్, బి శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాపూర్ ఎం కరుణాకర్, ఎం మహేశ్వర్ చిగురు మామిడి బి లచ్చయ్య, జి శివరాం, మానకొండూర్ జె వేణుమాధవ్, ఎం రామకృష్ణ, శంకరపట్నం కె రాజిరెడ్డి, కే గోపాల కిషన్, సైదాపూర్ ఓదెల శివకుమార్, ద్యావనపల్లి శ్రీకాంత్ రావు, హుజురాబాద్ సిఎచ్ అరుణ్ కుమార్, పి సదయ్య,




వీణవంక పి సత్యనారాయణ రావు, ఏ చంద్రశేఖర్, జమ్మికుంట బైరి సురేష్, జిట్టవేణి శ్రీను, ఇల్లందకుంట జి కుమారస్వామి, ఎం రాజు, కరీంనగర్ అర్బన్ కే నరేష్ రాజు, డి నవ్య ఎన్నికైనారు... ఈ కార్యక్రమంలో జిల్లా మండల బాధ్యులు, కాంప్లెక్స్ కన్వీనర్, కో కన్వీనర్లు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు... ఈ సందర్భంగా 23-08-2010 కంటే ముందు నియామకం కావడిన ఉపాధ్యాయులకు టెట్ అర్హత పరీక్ష నుండి మినహాయించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సిని వెంటనే అమలు చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది .

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలి

-ఆర్జీ3 ఓసీపీ-1 లో జేఏసి నిరసనలు
-ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్

యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు



కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడులుగా మార్చడాన్ని నిరసిస్తూ ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 సైట్ ఆఫీస్ లో మంగళవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐటియుసి, టీబీజీకేఎస్, సిఐటియు కార్మిక సంఘాలు నాయకులు జేఏసీగా ఉద్యోగులతో నల్ల జెండాలు ప్రదర్శించి నాలుగు లేబర్ కోడుల పత్రాలను కాల్చి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలని గని మేనేజర్ రావుల పాపయ్యకు ఉద్యోగులతో కలిసి సింగరేణి చైర్మన్ కు అందజేయమని మెమొరాండం అందజేసి మాట్లాడారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు వినతి సమర్పణ, సింగరేణి జియం కార్యాలయాలలో ధర్నా, రోడ్ షో, నిరసనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు ప్రవీణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సలీం, రామచంద్రరావు, రవికుమార్, శ్రీనివాస్, నాగరాజు, రమేష్, రాజన్న, ఏఐటియూసి నాయకులు డిటి రావు, మల్లేష్ యాదవ్, టీబీజీకేఎస్ నాయకులు నాగేల్లి సాంబయ్య, పింగిలి సంపత్ రెడ్డి, అల్లం తిరుపతి, సిఐటియు నాయకులు జగదీష్, వేణు, పాల్గొన్నారు.

# మనిషికి ప్రశాంతత ముఖ్యం

## – మంథని అగ్రికల్చర్ ఏ డి ఏ అంజని

మంథని, తెలుగు వెలుగు



జీవితంలో మానసిక ప్రశాంతతే అన్నింటికంటే ముఖ్యమైందని వన్నెస్ ట్రైనర్, మంథని అగ్రికల్చర్ ఏడిఏ అంజనీ అన్నారు. మంగళవారం మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అంజని మిశ్ర మాట్లాడుతూ నేటి సమాజంలో యువత తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. తమ జీవితంలో తీసుకునే నిర్ణయాల్లో ఏర్పడే గందరగోళంతోనే ఇలాంటి పరిస్థితి ఉంటుందన్నారు. ఎప్పుడైతే మానసికంగా ప్రశాంతత అలవాటు అవుతుందో అప్పుడు తాము తీసుకున్న నిర్ణయంపై ఓ అంచనా ఉంటుందని, ఆవేశంలో తీసుకునే నిర్ణయాలు ఇబ్బందులకు దారి తీస్తాయన్నారు. తల్లిదండ్రులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారిని ఇబ్బందులు గురి చేసే విధంగా ప్రవర్తించవద్దని సూచించారు. నిత్యం సాధన ద్వారా మనసును అదుపులో ఉంచే విధంగా ప్రాక్టీస్ చేస్తే ఎంత పెద్ద సమస్యనైనా వెల్నెస్ ట్రీట్మెంట్ ద్వారా పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. కృతజ్ఞత అనేది ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని తమకు సహకరించిన ప్రతి ఒక్కరి పట్ల అదే భావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సయ్యద్ సలీం, స్టూడెంట్ కౌన్సిలర్ ఎల్ ఆర్ కే రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తోటపల్లిలో మహిళా సంఘాల కు ఇందిరమ్మ చీరల పంపిణీ



బెజ్జంకి,తెలుగు వెలుగు

బెజ్జంకి మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో మంగళవారం మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో కడవేర్గు ప్రవీణ్ మహిళలకు చీరలను అందజేశారు. గ్రామైఖ్య సంఘం భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ, మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వాటిలో భాగంగానే ప్రతి సంవత్సరం మహిళలకు ఉచితంగా అందజేస్తున్న ఇందిరమ్మ చీరలు పండుగ సందర్భంగా కుటుంబాల్లో ఉత్సాహాన్ని పెంచుతున్నాయని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో మహిళా సంఘాల పాత్ర అపారమని, సంఘాలు ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం మరిన్ని పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో చర్లపల్లి డివిజన్ అన్ని విధాలా అభివృద్ధి

## – బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్.



కాప్రా తెలుగు వెలుగు

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో చర్లపల్లి డివిజన్ పరిధిలోని లోక్ మాత కాలనీ లో 47 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను పరిశీలించిన బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు నేమూరి మహేష్ గౌడ్. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అన్ని విధాలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డప్పు గిరి బాబు,లోకమాత కాలనీ అధ్యక్షుడు అబ్బయ్య, కాలనీ సభ్యులు షేక్ అబ్దుల్లా, నిరంజన్ రెడ్డి, రాములు ,కిస్తు సుబ్బరావు ,మహిపాల్ రెడ్డి ,నర్సింహ్ల రమేష్ , నర్సింహా, బాల్ రాజు, శేఖర్, ముకేష్ కాలనీ వాసులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక విద్య పై తల్లిదండ్రులకు అవగాహన

సూపర్వైజర్ పద్మావతి




కామారెడ్డి తెలుగు వెలుగు

పూర్వ ప్రాథమిక విద్యపై తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. పిట్లం మండలంలోని చిన్న కొడపగల్ సెక్టార్ పరిధిలోని కిష్టాపూర్ అంగన్వాడి కేంద్రంలో 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల విద్యార్థులకు నెల రోజుల్లో చేసిన కార్యక్రమాలను వారి తల్లిదండ్రుల సమక్షంలో అవగాహన నిర్వహించారు. పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా ప్రతి నెలలో నాలుగవ శనివారం అవగాహన ఉంటుందని అన్నారు. పూర్వ ప్రాథమిక విద్యార్థులకు నర్సరీ, యూకేజీ స్థాయిగా ప్రేరణాత్మక,కృత్యాదార బోధన ఉంటుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వివిధ కార్యక్రమాలతో పాటు కృత్యాలతో పిల్లలకు విద్య బోధన చేస్తారని తెలిపారు. నృత్యాలు ప్రదర్శించి పిల్లలలో వచ్చిన మార్పులను అభివృద్ధిని తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మావతి అంగన్వాడి టీచర్ సుశీల, ఆయా వాణిశ్రీ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా శ్రీ వెంకటేశ్వర కళ్యాణం

కొడిమ్యాల తెలుగు వెలుగు




జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం వేడుకలు ఘనంగా నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణ వేడుకలను కనుల పండుగగా వీక్షించారు పురవీధుల గుండా పెళ్ళికొడుకు ఆహ్వాన వేడుకలను ఘనంగా నిర్వహించారు భక్తులు కోలాట నాట్యంతో వేడుకలలో పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన కాప్రా డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు బైరి నవీన్ గౌడ్ ను ఘనంగా సన్మానించిన కాప్రా కమ్మ సంఘం నాయకులు



కాప్రా తెలుగు వెలుగు
కాప్రా డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన యువ నాయకుడు బైరి నవీన్ గౌడ్ ను కాప్రా పరిధిలోని కమ్మ సామాజిక వర్గం నేతలు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సేవా ధృక్పథం, ప్రాంత అభివృద్ధిపట్ల ఆయన చూపుతున్న కృషి, అందరిని సమానంగా గౌరవించే ఆయన నేతృత్వ లక్షణాలను ప్రశంసించారు. ఈ నూతన బాధ్యతల్లో కూడా ప్రజల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తారనే విశ్వాసాన్ని కమ్మ సంఘం నాయకులు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సభలో మాట్లాడిన శ్రీ బైరి నవీన్ గౌడ్ నా మీద ఉంచిన విశ్వాసానికి, చూపిన ప్రేమకు కాప్రా డివిజన్ ప్రజలకు కమ్మ సంఘానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాప్రా డివిజన్ అభివృద్ధి కోసం మరింత అంకితభావంతో పని చేస్తాను అని తెలిపారు.

# నిష్పక్షపాతంగా ఎన్నికలు విధులు నిర్వర్తించాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో అధికారులకు ఎంసీసీపై శిక్షణ



సిరిసిల్ల తెలుగు వెలుగు.
రానున్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.గ్రామ పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసీసీ)పై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొనకూడదని స్పష్టం చేశారు. విధుల్లో భాగంగా ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ లు సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా వీడియో ఫుటేజ్ తీసుకోవాలని, ఏమాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకొని, వీడియో తీసి పంచనామా చేయాలని, అనంతరం పట్టుకున్న డబ్బుకు సంబంధించి రసీదు అందజేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారం, ర్యాలీలకు అనుమతి ఇవ్వడం, వాటిని పరిశీలించడంపై తెలియజేశారు. ఆయా మండలాల నోడల్ ఆఫీసర్లు తమ నివేదికను ప్రతి రోజు పంపించాల్సి ఉంటుందని తెలిపారు. ఎంసీసీ నోడల్ ఆఫీసర్ గా డీఆర్డీఓ శేషాద్రి నియమించారు. జిల్లా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఉంటాయని తెలిపారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, డిప్యూటీ సీఈఓ గీత, డీపీఓ షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు విడుదల





హైదరాబాద్ తెలుగు వెలుగు నవంబర్ 25
మినిస్టర్ క్వార్టర్స్ లో హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన 7 మండలాలకు స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
హుస్నాబాద్ లోని 7 మండలాల్లోని 5329 స్వయం సహాయక సంఘాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయల వడ్డీ రుణాలు చెక్కులు పంపిణీ ..
హుస్నాబాద్ మండలానికి సంబంధించి 445 మహిళా సంఘాలకు 46 లక్షల రూపాయలు
అక్కన్నపేట మండలానికి సంబంధించి 754 మహిళా సంఘాలకు 85 లక్షల రూపాయలు
కోహెడ మండలానికి సంబంధించి 964 మహిళా సంఘాలకు కోటి 18 లక్షల రూపాయలు
చిగురు మామిడి మండలానికి సంబంధించి 821 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలు
సైదాపూర్ మండలానికి సంబంధించి 703 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలు
ఎల్కతుర్తి మండలానికి సంబంధించి 775 మహిళా సంఘాలకు 74,42,00 రూపాయలు..
భీమదేవరపల్లి మండలానికి సంబంధించి 867 మహిళా సంఘాలకు 85 లక్షల 16 వేల రూపాయల చెక్కులు అందించారు..ప్రభుత్వం వడ్డీలేని రుణాలు మంజూరు చేయడం పట్ల మహిళా సంఘాల హర్షం వ్యక్తం చేశారు. మహిళలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న వడ్డీలేని రుణాలు మహిళా సాధికారతకు అభివృద్ధికి దోహదపడుతున్నాయన్నారు.
కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట డీఆర్డీవో జయదేవ్ ఆర్యా, కరీంనగర్ డీఆర్డీవో శ్రీధర్ , అడిషనల్ డీఆర్డీవో రవి కుమార్ , అడిషనల్ డీఆర్డీవో హన్మకొండ వెంకటేష్ , ఏంఎస్వోబి లు పాల్గొన్నారు
మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 304 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు మహిళా సంఘాలకు ఇచ్చింది హుస్నాబాద్ నియోజకవర్గంలోని 7 మండలాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయలు చెక్కులు ఇవ్వడం జరిగింది

**మహిళా సంఘాలకు శుభాకాంక్షలు**

రాష్ట్రంలో పరిశ్రమలకు లోన్ కావాలన్నా బ్యాంకర్లు మహిళా సంఘాలకు లోన్లు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు
మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి
ప్రభుత్వం ఎన్ని కోట్లు అయినా లోన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉంది..
ఆ లోన్ల వడ్డీని ప్రభుత్వమే చెల్లిస్తుంది..
18 సంవత్సరాల పైన ఉన్నవారందరూ మహిళా సంఘాల్లో చేరాలి.. ఆర్థికంగా ఎదగాలి
ప్రభుత్వం మీకు అన్ని రకాలుగా అండగా ఉంటుంది..
ప్రజా పాలన ప్రభుత్వం ఆడబిడ్డలు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం కృషి చేస్తుంది 23

# వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రి లో కుటుంబ నియంత్రణ శిబిరం...





వేములవాడ తెలుగు వెలుగు ....
కుటుంబ నియంత్రణ వారోత్సవాలలో భాగంగా ఈరోజు వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో ఉచిత కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరము జరిగినది. ఇందులో మొత్తంగా 31 మంది మగవారికి కుటుంబ నియంత్రణ కోతకుట్టులేని ఆపరేషన్ లు జరిగినవి. ఈ శిబిరంలో వేములవాడ, బోయినపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాలకు చెందిన ప్రజలు ఆపరేషన్లు చేయించుకున్నారు. ఇట్టి శిబిరంలో డాక్టర్లు పెంచలయ్య, రమేష్, సంపత్ కుమార్ మరియు దివ్యాలు పాల్గొన్నారు. శిబిరాన్ని విజయవంతం చేసిన మండల వైద్యులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలకు ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ పెంచలయ్య అభినందనలు తెలియజేశారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అత్యధిక లాభాలు..

- సహకార సంఘాల పాలకవర్గాలు టార్గెట్ రీచ్ కావాలి..
- ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలి..
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే





ఉమ్మడి కరీంనగర్ తెలుగు వెలుగు
ఆయిల్ ఫామ్ తోటల సాగుతో అత్యధిక లాభాలు గడించవచ్చని ఒకసారి పంట సాగు చేస్తే 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే పేర్కొన్నారు. ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు పాలకవర్గాలు కార్యదర్శులకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి జిల్లాలో 3000 ఎకరాల్లో రైతులు ఆయిల్ ఫామ్ తోటల సాగు చేపట్టేలా కృషి చేయాలని సూచించారు.
మంగళవారం సాయంత్రం ఆయిల్ ఫామ్ తోటల పెంపకం పై కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలోని ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు పాలకవర్గాల సభ్యులు కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటల పెంపకంతో అత్యధిక లాభాలు గడించవచ్చని తెలిపారు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు పాలకవర్గ సభ్యులు కార్యదర్శులు పెద్ద సంఖ్యలో రైతులు ఆయిల్ ఫామ్ తోటల పెంపకం చేపట్టేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి సహకార సంఘం పరిధిలో ప్రభుత్వం విధించిన టార్గెట్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో ఆయిల్ ఫామ్ తోటల పెంపకం చేపట్టాలని సూచించారు. నాలుగు నెలల లోపు జిల్లాలో 3,000 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటల సాగు ప్రారంభమయ్యేలా చూడాలని అందరూ సమిష్టిగా టార్గెట్ రీచ్ కావాలని కోరారు. వన్ టైం ఇన్వెస్ట్మెంట్ పంట ఆయిల్ ఫామ్ తోటల పెంపకం అని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ తోటల పెంపకం వల్ల లాభాలు సాగు.. అంతర పంటల సాగు తదితర వివరాలపై ఉద్యానవనం శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఒక్కసారి పంటను సాగు చేస్తే 30 ఏళ్ల వరకు దిగుబడి వస్తూనే ఉంటుందని అధిక లాభాలు గడించవచ్చని వివరించారు.
ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు, వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా ఉద్యానవనాధికారి కమలాకర్ రెడ్డి వివిధ ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు పాలకవర్గ సభ్యులు కార్యదర్శులు వ్యవసాయ ఉద్యానవన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ పామ్ సాగు పై దృష్టి సారించాలి





- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
- భూ భారతి దరఖాస్తులపై సమీక్ష
- కొనుగోలు కేంద్రాల్లో పరిశీలన



బోయినపల్లి తెలుగు వెలుగు
రైతులు ఆయిల్ పామ్ పంట సాగు పై దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. బోయినపల్లి తహసీల్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భూ భారతిలో భాగంగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయో ఆరా తీశారు.
అనంతరం స్తంభంపల్లి, అనంతపల్లి, కోరెం, తడగొండ, బోయినపల్లి, కొదురుపాక, మాన్వాడ, ఇల్లంతకుంట మండలం పొత్తూర్, గాలిపెల్లి, ముస్కానిపేట, అనంతారం, పెద్దలింగాపూర్ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
పరిశీలించి, నిర్వాహకులకు సూచనలు చేశారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ, రైతులు ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, దానితో ఎన్నో లాభాలు ఉన్నాయని తెలిపారు. సమీపంలోని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

# గుడి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న సింగిల్ విండో చైర్మన్.

ఎల్లారెడ్డిపేట తెలుగు వెలుగు
మండలంలోని అల్మాస్పూర్ గ్రామంలో మహమ్మాహి మాత దేవి వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం రోజున



అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్న ప్యాక్స్ చైర్మన్ జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి. ఆయన వెంట మాజీ ఎంపీపీ రేణుక కిషన్, మాజీ ఎంపిటిసి ఎల్లగందుల నరసింహులు,మొగులోజి కిష్టయ్య, చంద్రయ్య, శీను, రవి, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి ఎయిమ్స్‌కు చెవిరెడ్డి తరలింపు

మద్యం కుంభకోణం కేసులో ఏ38గా ఉన్న వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని జైలు అధికారులు చికిత్స కోసం ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్యం బాగాలేదని చెప్పడంతో ముందుగా ఆయనను విజయవాడ ఆస్పత్రికి తరలించారు. అయితే రెండు రోజులుగా తన కాళ్లు వాపు వస్తున్నాయని, వెరికోస్ వీయిన్స్ ఉందని జైలు అధికారులతో చెవిరెడ్డి చెప్పారు. వాస్కులర్ సర్జన్‌కు చూపించాలని కోరడంతో సాధారణ పరీక్షల నిమిత్తం ఆయన్ను నిన్న విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. వైద్య పరీక్షల అనంతరం.. మంగళగిరిలోని
ఎయిమ్స్‌కు రిఫర్ చేస్తూ సూపరింటెండెంట్ ఎయిమ్స్‌కు లేఖ రాశారు. ఎయిమ్స్ నుంచి అధికారిక అనుమతి రావడంతో ఇవాళ ఉదయం విజయవాడ జైలు నుంచి చెవిరెడ్డిని ఎయిమ్స్‌కు తరలించారు. అక్కడ పరీక్షల అనంతరం తదుపరి నిర్ణయం తీసుకునే వీలుంది.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పాతమంచిర్యాలలో గల టీ కన్వెన్షన్ హాల్ ఎదురుగా ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన కుంబాల రాజేష్ (32) అనే వ్యక్తి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మంగళవారం వారు తెలిపిన వివరాల ప్రకారం.. రాజేష్ తన భార్య మౌనిక కూతురు అద్విక, కుమారుడు మణివర్షిత్ లతో కలిసి ద్విచక్రవాహనం పై లక్షేటిపేటలో జరిగిన ఓ వివాహానికి హాజరై తిరిగి వస్తున్న క్రమంలో పాత మంచిర్యాలకు రాగానే ఎదురుగా వస్తున్న గుడిపేటకు చెందిన దుర్గం సంతోష్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంతో బలంగా ఢీ కొట్టినట్లు తెలిపారు.ఈ ప్రమాదంలో తీవ్రగాయలపాలైన రాజేష్, తన కూతురు అద్వికలను మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకి తరలించి చికిత్స అందించారు. వైద్యుల సూచనమేరకు మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స ను అందించినట్లు పేర్కొన్నారు. కాగా చికిత్స పొందుతూ మంగళవారం రాజేశ్ ఉదయం మృతి చెందినట్లు వివరించారు.

# మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి

- ప్రజా సంక్షేమానికి పథకాల అమలు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- వేములవాడ, సిరిసిల్లలో రూ. 8 కోట్ల 12 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్







**సిరిసిల్ల తెలుగు వెలుగు**

మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద 8871 ఎస్ హెచ్ జీలకు రూ.8 కోట్ల 12 లక్షల చెక్కులను వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో ఎస్ హెచ్ జీలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు.

జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు 8871 (ఎస్ హెచ్ జీ)లకు దాదాపు రూ.8 కోట్ల 12 లక్షలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో 7802 ఎస్ హెచ్ జీ లకు రూ. 7 కోట్ల 40 లక్షలు, రెండో విడతలో 8552 ఎస్ హెచ్ జీ లకు రూ. 11 కోట్ల 78 లక్షల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు.

**ఇందిరమ్మ ఇండ్లకు రూ. 100 కోట్ల చెల్లింపులు**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇప్పటిదాకా రూ. 100 కోట్ల 10 లక్షల ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం చేసిందని వెల్లడించారు. మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరలు జిల్లాలో ఇప్పటి దాకా 1,14,000 చీరలు పంపిణీ చేశామని తెలిపారు. మిగతా మహిళలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. జిల్లాలో కొత్త రేషన్ కార్డులు జారీ చేసి, వారి కుటుంబ సభ్యుల పేర్లను చేర్చామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయాలని ప్రజాప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ పథకంలో భాగంగా 2025 ఏప్రిల్ నెల నుంచి జిల్లాలోని 1 లక్షా 94 వేల మంది లబ్ధిదారులకు ప్రతినెలా 3 వేల 696 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం చేస్తున్నామని వెల్లడించారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ కింద 200 యూనిట్ల అందిస్తుండగా, జిల్లాలో ఇప్పటిదాకా మొత్తం 20 లక్షల 59 వేల 816 బిల్లులు జారీ చేసి, రూ. 84 కోట్ల 80 లక్షల బిల్లులు మాఫీ చేశామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన రెండవ రోజు నుండే రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు మహాలక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, జిల్లాలో 3 కోట్ల 42 లక్షల జీరో టికెట్లపై మహిళలు ప్రయాణం చేయగా 131 కోట్ల 83 లక్షల రూపాయలు మహిళలకు ఆదా అయిందని విప్ వెల్లడించారు. వేములవాడ శ్రీ రాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రూ. 150 కోట్లతో ఆలయ విస్తరణ పనులు మొదలు పెట్టామని, జిల్లాలో దాదాపు రూ. 700 కోట్లకు పైగా నిధులతో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు శంకుస్థాపన చేశారని వెల్లడించారు. మూలవాగు పై బ్రిడ్జి, ఆలయం నుంచి రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. భీమేశ్వర ఆలయంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయిస్తున్నామని విప్ పేర్కొన్నారు.

**మహిళల ఆర్థిక ప్రగతితో..**

మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యమనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ పథకంలో వారిని భాగస్వామ్యులను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని, ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తుందని, కొనుగోలు కేంద్రాలు, ఇతర వ్యాపారాలకు అవకాశం కల్పించిందని తెలిపారు.

ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18- 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, ఇప్పటిదాకా 112 మందికి రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, ఐదుగురికి రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్ హెచ్ జీల్లో చేరారని తెలిపారు. మహిళలు ఆర్థికంగా వృద్ధి చెంది ఉన్నత స్థానాలకు ఎదగాలని, మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు.

కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు స్వరూపారెడ్డి, విజయ, సాబేర బేగం, రాణి, చైర్మెన్ రాములు నాయక్, తిరుపతి, రాజు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఆర్డీఓ రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన పెరిక కుల రాష్ట్ర నాయకులు



- రాష్ట్ర కమిటీని అభినందించిన మంత్రులు







**హైదరాబాద్, తెలుగు వెలుగు**

ఇటీవల తెలంగాణ రాష్ట్ర పెరిక (పురగిరి క్షత్రియ) కుల రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన యర్రంశెట్టి ముత్తయ్య నాయకత్వంలో మంగళవారం హైదరాబాద్ లో రాష్ట్ర రోడ్డు రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్క లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చారు. కొత్తగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి ముత్తయ్య వారి రాష్ట్ర కమిటి నాయకులకు మంత్రులు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.

నానాటికి మారుతున్న పరిస్థితుల్లో వివిధ రంగాల్లో పెరిక కులస్థుల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇతోధికంగా సహాయం అందించాలని, స్థానిక సంస్థల్లో పెరిక కులస్తులకు సముచిత స్థానం కల్పించాలని, ప్రభుత్వ పరంగా ఇచ్చే నామినేటెడ్ పదవుల్లో పెరిక కులస్తులకు అవకాశాలు కల్పించాలని వారు మంత్రులను విజ్ఞప్తి చేశారు. ఉత్పత్తి, శ్రమలో కీలకపాత్ర పోషించడంతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో స్వయం కృషితో రాణిస్తున్న పెరిక కులస్తులు రాజకీయాల్లో కూడా చురుకుగా ఉన్నారని అలాంటి పెరిక కులస్థుల అభివృద్ధికి అన్ని రకాలుగా ప్రభుత్వం తరపునుండి, పార్టీ నుండి సహకారం అందిస్తామని మంత్రులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ధనేకుల కృష్ణ, ముఖ్య సలహాదారులు చింతం లక్ష్మీనారాయణ, డాక్టర్ సంగని మల్లేశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు కోట మల్లికార్జున్, ఆక రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి రంగారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకత మల్లికార్జునరావు, ఆర్థిక కార్యదర్శి బోడకుంటి సుధాకర్, అధికార ప్రతినిధి సాయిని నరేందర్, రాష్ట్ర నాయకులు అంకత ఉమామహేశ్వర్ రావు, బుయ్యాని శివకుమార్, శ్రీధర్ల జగదీశ్వర్, గంప నాగరాజు, యర్రంశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రానికి ఎల్ఇడి టీవీఅందజేత.



**ఎల్లారెడ్డిపేట తెలుగు వెలుగు**

మండలంలోని కోరుట్లపేట అంగన్వాడీ పాఠశాలలో 15 వేల రూపాయల విలువచేసే ఎల్ఈడి టీవీ తో పాటు, ఇంటర్నెట్ సౌకర్యాన్ని అందజేసిన ఎన్నారై సాయి వరుణ్ రెడ్డి,పాఠశాల పూర్వ విద్యార్థితడ కార్తిక్ రెడ్డి, కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీటీసీ సింగారపు మధు, ప్రశాంత్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ సవిత ,మాజీ చైర్మన్ తడ అవునురీ ప్రతాప్ రెడ్డి, శివశంకర్,అంగన్వాడీ టీచర్ అసిపియా,ఉపాధ్యాయులు ప్రశాంత్ ,లక్ష్మి ,శిరీష ఉన్నారు.

# జిహెచ్ఎంసి సమావేశంలో గందరగోళం

- వందేమాతరం గీతానికి అవమానం
- సీట్లలోంచి లేవని..ఎంఐఎం సభ్యులు
- బిజెపి అభ్యంతరంతో తీవ్ర వాదోపవాదాలు

**తెలుగు వెలుగు హైదరాబాద్,నవంబర్25:**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో మంగళవారం తీవ్ర గందర గోళం నెలకొంది. వందేమాతరం, జయ జయహే తెలంగాణ గీతాల ఆలాపన సమయంలో మజ్లిస్ కార్పొరేటర్లు కుర్చీలో నుంచి లేవలేదు. దీంతో బీజేపీ కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. వందేమాతర గీతం పాడితేనే దేశంలో ఉండాలంటూ వారు బిగ్గరగా నినాదాలు చేశారు. దాంతో బీజేపీకి వ్యతిరేకంగా ఎంఐఎం కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. ఇరు పార్టీల కార్పొరేటర్లు.. ఈ సమావేశంలో టేబుల్స్ ఎక్కి హంగామా చేశారు. దాంతో మార్షల్స్ రంగంలోకి దిగి.. వారిని బయటకు తీసుకు వెళ్లే ప్రయత్నం చేశారు. సభ సజావుగా జరిగేలా సహకరించాలంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఈ రెండు పార్టీల కార్పొరేటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ రోజు జరుగుతున్న జీహెచ్ఎంసీ పాలక మండలి తుది సమావేశం. మరో రెండున్నర నెలల్లో ప్రస్తుత పాలక వర్గం గడువు ముగియనుంది. ఈ సమావేశంలో 95 ప్రశ్నలు, 45 అజెండ అంశాలపై చర్చించాల్సి ఉంది. ఈ తుది సమావేశానికి జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతోపాటు సిటీలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం ప్రారంభానికి ముందై రభస మొదలైంది. పారిశ్రామిక వాడల భూములను అమ్మేలా రూపొందించిన పాలసీని రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ కార్యాలయానికి నిరసన తెలుపుతూ ర్యాలీగా వెళ్లారు. రూ.5 లక్షల కోట్ల విలువైన 9,292 ఎకరాల భూములను అమ్మేస్తూ.. రేవంత్ రెడ్డి సర్కార్ దేశంలోనే అతిపెద్ద స్కామ్‌కు తెరలేపిందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ఇండస్ట్రియల్ కారిడార్ భూములను అమ్ముతున్న పాలసీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.

# రాజన్న ఆలయ విస్తరణ పనులు పరిశీలించిన ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్









- మూలవాగు పై బ్రిడ్జి నిర్మాణ పనులు, ప్రధాన రహదారి విస్తరణ, డబుల్ బెడ్ రూం నిర్మాణాల పరిశీలన
- అధికారులకు సూచనలు
- భీమేశ్వర ఆలయంలో పూజలు, కోడె మొక్కులు చెల్లింపు

**వేములవాడ తెలుగు వెలుగు..**

వేములవాడ శ్రీ రాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఆలయ దక్షిణ భాగంలో భారీ యంత్రాలతో చేస్తున్న పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

అంతకు ముందు వేములవాడ ఆర్టీసీ డిపో సమీపంలోని నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మిస్తున్నారు? ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ఆరా తీశారు. మొత్తం రూ. 5 కోట్ల 61 లక్షల వ్యయంతో 144 ఇండ్లు నిర్మిస్తున్నామని అధికారులు తెలిపారు.

అక్కడి నుంచి నేరుగా మూలవాగుపై నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి పనులను, వేములవాడ ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బస్ స్టాండ్ వరకు నిర్మిస్తున్న రోడ్డు, డ్రైనేజ్ పనులను పరిశీలించారు. భీమేశ్వర ఆలయంలో భక్తుల కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. షవర్లు, కళ్యాణకట్ట, క్యూ లైన్లు పరిశీలించి, ఆలయ ఈఓ, ఇంజనీరింగ్ అధికారులకు విప్, ఇంచార్జి కలెక్టర్ సూచనలు చేశారు.

**భీమేశ్వర ఆలయంలో పూజలు**

భీమేశ్వర ఆలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా విప్, ఇంచార్జి కలెక్టర్ కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ ను ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వాదం అందజేశారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, ఆలయ ఈఓ రమాదేవి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను అర్థికంగా బలోపేతమే లక్ష్యం

**తెలుగు వెలుగు.. జగిత్యాల,నవంబర్25**

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలంలోని మహిళా సంఘ సభ్యులకు రూ.2కోట్ల 19 లక్షల 95 వేల 800 వడ్డీ లేని రుణాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు వ్యాపారంలో రాణించేందుకు గాను వారికి ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ ఎ÷-లాంట్లను ప్రభుత్వం కేటాయిస్తోందన్నారు. దీనికి తోడు వ్యాపారాలు చేసుకునేందుకు రుణాలు కూడా అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూధన్ గౌడ్, డీఆర్డీవో రఘువరన్, ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములుగౌడ్, తహసీల్దార్ ఆనంద కుమార్, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ఆరఐ శ్రీనివాస్, ఏపీఎంలు రవివర్మ, రమాదేవి, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, సీసీలు స్వామి, తిరుపతి, శశికుమార్, మండల సమాఖ్య సభ్యులు కవిత, రూపకళ తదితరులున్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం..పాటించమని చెబుదాం..

-హెల్మెట్ ధరించని 10-మంది పోలీసులకు ఫైన్
-హెల్మెట్, సెట్ బెల్ట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయండి
-అతివేగం ఆనందాన్నివ్వొచ్చు కానీ, అదే వేగంతో ప్రమాదం కూడా రావొచ్చు
-ట్రాఫిక్ నిబంధనలు మన కుటుంబానికి రక్షా
-జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్





**తెలుగు వెలుగు సంగారెడ్డి ప్రతినిధి :**
సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ ఆదేశాల మేరకు సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డితో తన సిబ్బందితో కలిసి హెల్మెట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించకుండా విధులకు హాజరవుతున్న పోలీసు సిబ్బందికి ఫైన్ విధించడం విశేషం. ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ముందుగా ట్రాఫిక్ నిబంధనలు పోలీసులుగా మనం పాటించి, ఇతరులకు చెప్పాలన్నారు. ఇటీవలి కాలంలో అనేక మంది పోలీసులు హెల్మెట్ ధరించక రోడ్డు ప్రమాదాలకు గురైన ఘటనలు చోటు చేసుకున్నాయని గుర్తుచేశారు. ఒక చిన్న తప్పిదం కుటుంబాన్ని రోడ్డున పడేసే పరిస్థితి తెస్తుందని, హెల్మెట్ తలకు మాత్రమే కాదు, మొత్తం కుటుంబానికే రక్షణ ఇస్తుందన్నారు. కావున విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సిబ్బందికి సూచనలు చేశారు.
జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వాహనాదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, హెల్మెట్, సీట్ బ్లెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని ఆయన అన్నారు. అతివేగం ఆనందాన్నివ్వొచ్చు కానీ, అదే వేగంతో ప్రమాదానికి దారి తీయవచ్చన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టునడితే సంబంధిత వాహన యజమానులు.. తల్లిదండ్రులపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

# మల్లన్న పల్లి గ్రామ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తా..

- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంధం రవీందర్



**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట నవంబర్ 25**
కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం మల్లన్న పల్లె గ్రామానికి చెందిన సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పిస్తున్నారని అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంధం రవీందర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ
తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి చేస్తున్న పనులను చూసైనా , ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు యువనాయకత్వాన్ని బలపరిచి గెలిపించినట్లయితే గ్రామ సమస్యలు పరిష్కారం అవుతాయని, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆశీస్సులతో పార్టీ తరఫున మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని, నన్ను గెలిపించినట్లయితే గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని మల్లన్న పల్లె ప్రజలను కోరారు

# ఆడబిడ్డలకు ప్రజా ప్రభుత్వం సారే

- ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం





**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట నవంబర్ 25**
ఇల్లందకుంట మండలంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.
హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు, ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ కార్యక్రమంలో పాల్గొని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.
**ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ**
తెలంగాణ ప్రభుత్వం మహిళల శ్రేయస్సు కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నదని తెలిపారు.
ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు చీరల పంపిణీ సకాలంలో జరుగుతుందని చెప్పారు.
మహిళలకు అవసరమైన వడ్డీ లేని రుణాలు, ఇంధిరా మహిళా శక్తి పథకం ద్వారా లభించే పెట్రోల్ బంకులు, విద్యా సహాయం, ఆరోగ్య బీమా, మహిళా శక్తి కాంటీన్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఇళ్ల నిర్మాణ సహాయం, ఇందిరమ్మ ఇళ్లు, వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన చీరలు నాణ్యతలేనివని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న చీరలు ఉపయోగకరంగా, ప్రతి మహిళ సగౌరవంగా ధరించగల నాణ్యతతో ఉన్నాయని తెలిపారు.
"మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రామాణిక ధ్యేయం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి, సంక్షేమం కొనసాగించాలని" మహిళలకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో :- ఏపీఎం రాచపల్లి స్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి అనుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు:- కనుమల్ల సంపత్, పెద్ది శివకుమార్, గోలి కిరణ్, మీస రాజయ్య, మంకు ఐలయ్య, భోగం పృథ్వి, గుండారపు సాయి, గంగారపు మహేష్, పైడిపల్లి దేవేందర్, మారపెల్లి వంశీ, మారపెల్లి సదయ్య, జాక్కు కుమార్, రేణికుంట్ల రవీందర్, కారోబార్ కొత్తూరు కుమార్, వీవోఏలు ఏ కవిత, పి శారద, ఆర్ రజిత, ఆర్ రాధిక, సీసీలు మొగిలి, జనార్ధన్, శ్రీనివాస్, వీవోవోబిలు షహనాజ్, భవాని, హరిప్రియ, జ్యోతి, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జమ్మికుంట వాసవి క్లబ్ సభ్యుడు అయితు రమేష్ బాబు మృతి



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 25**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి చెందిన అయితే రమేష్ బాబు (ములకనుర్ పాలు డీలర్) స్వర్గస్తులైనారు కావున వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు మహా ప్రస్థానం తక్షణ సాయం కింద రూ??25000 రావడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి డి ఐ ఎస్ టీ వి 107 ఏ గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్ ఈ కార్యక్రమానికి మధ్యాన్నం గం,, 3:00 లకు హాజరై వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుంది కాబట్టి మన వాసవి క్లబ్ సభ్యులందరు పాల్గొని అయితు రమేష్ బాబు కి ఘన నివాళిఅర్పించాలనికోరుతున్నాము వాసవిమాత సేవలో వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి తదితరులు పాల్గొన్నారు

# గిరిజన గురుకుల కళాశాల విద్యార్థినీలకు గీజర్ సౌకర్యం



- ప్రాజెక్టు రెస్క్యూ ఫౌండేషన్ ఔదర్యం

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని, నవంబర్ 25 :**
మంథని గిరిజన గురుకుల కళాశాల విద్యార్థినిలకు చలికాలం దృష్ట్యా గీజర్ సౌకర్యం కల్పించి ప్రాజెక్టు రెస్క్యూ ఫౌండేషన్ ఇండియా ఔదార్యం చాటుకున్నారు. మంగళవారం అమ్మ స్వచ్ఛంద సంస్థ సహకారంతో గిరిజన గురుకుల ఆశ్రమ కళాశాల ఉపాధ్యాయులకు గీజర్ అందజేశారు. ఇటీవల అమ్మా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు గిరిజన ఆశ్రమ కళాశాలలో నిర్వహించగా విద్యార్థినిలు గీజర్ లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రాజెక్టు రెస్క్యూ ఫౌండేషన్ ఇండియా డాక్టర్ మాథ్యూ డేనియల్ దృష్టికి తీసుకురావడంతో విద్యార్థుల సౌకర్యార్థం గీజర్ మంజూరు చేసి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ అమ్మ ఆనంద్ కుమార్, గిరిజన గురుకుల కళాశాల వైస్ ప్రిన్సిపల్ అరుణ, లెక్చరర్స్ శ్రీలత, రజిత, విశ్వశాంతి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన పెరిక కుల రాష్ట్ర నాయకులు

- రాష్ట్ర కమిటీని అభినందించిన మంత్రులు





**తెలుగు వెలుగు-హైదరాబాద్:**
ఇటీవల తెలంగాణ రాష్ట్ర పెరిక (పురగిరి క్షత్రియ) కుల రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన యర్రంశెట్టి ముత్తయ్య నాయకత్వంలో మంగళవారం హైదరాబాద్ లో రాష్ట్ర రోడ్డు రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్క లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. కొత్తగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి ముత్తయ్య వారి రాష్ట్ర కమిటి నాయకులకు మంత్రులు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. నానాటికి మారుతున్న పరిస్థితుల్లో వివిధ రంగాల్లో పెరిక కులస్థుల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇతోధికంగా సహాయం అందించాలని, స్థానిక సంస్థల్లో పెరిక కులస్తులకు సముచిత స్థానం కల్పించాలని, ప్రభుత్వ పరంగా ఇచ్చే నామినేటెడ్ పదవుల్లో పెరిక కులస్తులకు అవకాశాలు కల్పించాలని వారు మంత్రులను విజ్ఞప్తి చేశారు. ఉత్పత్తి, శ్రమలో కీలకపాత్ర పోషించడంతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో స్వయం కృషితో రాణిస్తున్న పెరిక కులస్తులు రాజకీయాల్లో కూడా చురుకుగా ఉన్నారని అలాంటి పెరిక కులస్థుల అభివృద్ధికి అన్ని రకాలుగా ప్రభుత్వం తరపునుండి, పార్టీ నుండి సహకారం అందిస్తామని మంత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ధనేకుల కృష్ణ, ముఖ్య సలహాదారులు చింతం లక్ష్మీనారాయణ, డాక్టర్ సంగని మల్లేశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు కోట మల్లికార్జున్, ఆక రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి రంగారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకత మల్లికార్జునరావు, ఆర్థిక కార్యదర్శి బోడకుంటి సుధాకర్, అధికార ప్రతినిధి సాయిని నరేందర్, రాష్ట్ర నాయకులు అంకత ఉమామహేశ్వర్ రావు, బుయ్యాని శివకుమార్, శ్రీధర్ల జగదీశ్వర్, గంప నాగరాజు, యర్రంశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ప్రశాంతతే ముఖ్యం వన్నెస్ ట్రైనర్ అంజనీ

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని నవంబర్ 25**



మనిషి జీవితంలో మానసిక ప్రశాంతతే అన్నింటికంటే ముఖ్యమైందని వన్నెస్ ట్రైనర్, మంథని అగ్రికల్చర్ ఏడి అంజనీ అన్నారు. మంగళవారం మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ నేటి సమాజంలో యువత తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. . తమ జీవితంలో తీసుకునే నిర్ణయాల్లో ఏర్పడే గందరగోళంతోనే ఇలాంటి పరిస్థితి ఉంటుందన్నారు. ఎప్పుడైతే మానసికంగా ప్రశాంతత అలవాటు అవుతుందో అప్పుడు తాము తీసుకున్న నిర్ణయం పై ఓ అంచనా ఉంటుందన్నారు.ఆవేశంలో తీసుకుని నిర్ణయాలు ఇబ్బందులకు దారి తీస్తాయన్నారు తల్లిదండ్రులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారిని ఇబ్బందులు గురి చేసే విధంగా ప్రవర్తించవద్దన్నారు. నిత్యం సాధన ద్వారా మనసును అదుపులో ఉంచే విధంగా ప్రాక్టీస్ చేయాలన్నారు. ఎంత పెద్ద సమస్యనైనా వెల్నెస్ ట్రీట్మెంట్ ద్వారా పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. కృతజ్ఞత అనేది ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని తమకు సహకరించిన ప్రతి ఒక్కరి పట్ల అదే భావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సయ్యద్ సలీం, స్టూడెంట్ కౌన్సిలర్ ఎల్ ఆర్ కే రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గొర్రెకల్ గ్రామంలో 'ఇందిరా మహిళ శక్తి' చీరల పంపిణీ

-బోయిని సత్యం



**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య%-%ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు వట్పల్లి మండలంలో 'ఇందిరా మహిళ శక్తి' చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బోయిని సత్యం ఆధ్వర్యంలో గొర్రెకల్ గ్రామంలోని డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు చీరలను అందజేశారు.
ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు, సభ్యులు, మరియు కృష్ణ గౌడ్, సుధాకర్, శ్రీకాంత్, దాసు, రవి, చాకలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అందరికీ చేరాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు తెలిపారు.


# అధికారులను సస్పెండ్ చేయాలి

- ఖనిలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 25:**
పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పట్ల ప్రొటోకాల్ పాటించని అధికారులను సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ సీనియర్ లీడర్ కామ విజయ్ డిమాండ్ చేశారు. మంగళవారం విజయ్ ఆధ్వర్యంలో గోదావరిఖని మున్సిపల్ తీన్ రస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగంలో చట్టాలకు అనుగుణంగా అధికారులు వ్యవహరించాలని, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధికి కనీసం ప్రొటోకాల్ పాటించకపోవడం పెద్ద నేరమని ఆయన అన్నారు. ఎంపీ వంశీకృష్ణ విషయంలో పదేపదే ప్రొటోకాల్ ఎందుకు తప్పుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకమీదట ఎంపీ వంశీకృష్ణను చిన్నచూపు చేస్తూ సహించేది లేదని ఆయన హెచ్చరించారు. కాక వెంకట స్వామి కుటుంబం పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, అలాంటి కుటుంబం పట్ల వివక్ష తగదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లీడర్లు తిప్పారపు మధు, జావెద్, ముచ్చకుర్తి మహేష్, శ్రావణ్, శేఖర్, శ్రీకాంత్, సర్దార్, అల్తాఫ్, వినోద్, రవి, రాజ్మహ్మద్, దినేష్, శ్రీనివాస్, విజయ్, రాజు, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు ప్రణవ్




**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 25**
మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా,గ్రామీణ ప్రాంతాల్లోనీ మహిళ స్వయం సహాయక సంఘాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోడుగా ఉంటుందని,హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో 3,952 లబ్ధిదారులకు 3 కోట్ల 83 లక్షల వడ్డీలేని రుణాల నిధులను విడుదల చేసామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళ అభివృద్ధి ప్రాధాన్యతగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని గృహలక్ష్మి,మహాలక్ష్మి లాంటి అనేక పథకాలు మహిళల కోసం ప్రవేశపెట్టామని ఇప్పుడు వడ్డీ లేని రుణాల నిధులు మంజూరుతో మహిళలకు మరింత చేయూతనిచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తోడుగా ఉంటుందని అన్నారు.ఈ నిధుల మంజూరు ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ,మహిళలు తమ వ్యాపారాలను,స్వయం ఉపాధి కార్యక్రమాలను మరింత విస్తరించుకోవడానికి దోహదపడుతుందని అన్నారు.

# బిఆర్ఎస్ హయాంలో నాణ్యత లేని కట్టడాలు

- నాసిరకం పనులతో అక్రమార్జనకు తెర లేపారు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
గత బిఆర్ఎస్ హయాంలో నాణ్యతలేని కట్టడాలు చేపట్టారని, నాసిరకం పనులతో అక్రమార్జనకు తెరలేపారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ బస్ డిపో వద్ద గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ తో కలిసి ఆది శ్రీనివాస్ పరిశీలించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలిస్తుండగా ఒక్కసారిగా ఫ్లోరింగ్ కుప్పకూలింది. దీంతో ప్రభుత్వ విప్, కలెక్టర్ కు ప్రజాప్రతినిధులకు నాయకులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని పనులు చేపడుతున్నరని మేము చాలా సార్లు చెప్పామని, గతంలో ఎన్నో సార్లు అనేక ఆందోళనలు చేపట్టామని,దానికి నిదర్శనమే ఈ సాక్ష్యమని, వారు కట్టిన కాళేశ్వరం కూలి పోయింది, నేడు డబల్ బెడ్ రూమ్ బేస్ మెంట్ కూలిపోయిందని ఎద్దేవా చేశారు. ప్రజా ప్రభుత్వంలో వాటిని తొలంగించి నూతన కట్టడాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలిక విద్య ద్వారానే మహిళా సాధికారత సాధ్యం

**తెలుగు వెలుగు ప్రతినిధి పెద్దపల్లి నవంబర్ 25:**



బాలికల బాల్య వివాహాలను అరికట్టడంతో పాటు వాళ్ళను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం ద్వారానే భవిష్యత్తులో మహిళా సాధికారతను సాధించవచ్చునని పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సమన్వయకర్త డా. దయా అరుణ, జెండర్ స్పెషలిస్ట్ జాబు సుచరిత అన్నారు. పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన అనే అంశంపై మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూలసాలలో పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పిల్లలకు బాల్య వివాహాల నిర్మూలన అనే అంశంపై రంగవల్లుల పోటీలు నిర్వహించారు. రంగవళ్ళులను రంగులతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు సందేశాత్మకత ఉట్టిపడేట్టుగా అత్యంత ప్రతిభాపాటవాలు కనబరిచిన పిల్లలకు బహుమతులను అందించారు. విద్యార్థులకు బాలల హక్కులు, ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. మహిళలపై గృహహింస, వయోవృద్ధుల రక్షణ, దివ్యాంగులపై వివక్షను నిర్మూలించడానికి టోల్ ఫ్రీ నంబర్లను తెలియజేశారు. టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించిన వారి వివరాలను ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుందని పేర్కొన్నారు. సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో వంద శాతం హాజరు కలిగిన పిల్లలకు కమల ఫౌండేషన్ అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్దార్ అబ్దుల్ హైజావీద్, ఉపాధ్యాయులు సాదుల వేంకటేశ్వర్లు, కూకట్ల తిరుపతి, బాదం జ్యోతి, కరాటే మాస్టర్ కొండిల్ల సదానందం, కాంపెల్లి కొమురయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# స్నేహిత కార్యక్రమం విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని నింపుతుంది

- ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్నేహిత కార్యక్రమం పేజ్ 2 కార్యక్రమం
- డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ






**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 25**
జమ్మికుంట పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ) లో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో స్నేహిత కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు తో కలిసి హాజరు కావడం జరిగింది,ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విద్యార్థులతో మాట్లాడుతూ స్నేహిత కార్యక్రమం అనేది విద్యార్థులను ముఖ్యంగా బాలికలను శక్తివంతం చేయడానికి రక్షించడానికి ఫోక్సో వంటి చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని,విద్యార్థులు తమను తాము రక్షించుకోవడానికి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని,మంచి స్పర్శ మరియు చెడుస్పర్శ పట్ల అవగాహన కలిగి ఉండాలని, మంచి స్నేహితులను కలిగి ఉండాలని,ప్రతిపాఠశాలలో స్నేహిత ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేస్తామని విద్యార్థులు తమకు పాఠశాల సిబ్బంది నుంచి గానీ, బయట వ్యక్తుల నుంచి గానీ ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు పెట్టెలో ఫిర్యాదు వేయాలని చెప్పారు.ఈ ఫిర్యాదు పెట్టెను షీటీం బృందాలు పర్యవేక్షిస్తాయని అన్నారు. బాలికల భద్రత అంటే కేవలం పోలీస్,ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని కుటుంబం,సమాజం విద్యావ్యవస్థ,సమానంగా బాధ్యత వహించాలని,ఎవరైనా బాలికలను వేధించిన,అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే డయల్ 100 ఫిర్యాదు చేయాలని తక్షణమే పోలీసులు స్పందిస్తారని తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, మానసిక పరిస్థితిపై దృష్టి పెట్టాలని, పాఠశాలలలో భద్రతా వాతావరణం సృష్టించడం అందరి బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్నారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు,వైద్యాధికారి డాక్టర్ వరుణ,మండల విద్యాధికారి హేమలత,సిడిపిఓ సుగుణ,స్పెషల్ ఆఫీసర్ సుప్రియ ,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ అరుణ,ఐసిడిఎస్ సూపర్వైజర్ సాయి అపూర్వ,మహిళా కానిస్టేబుల్ సోనీ,ఏఎన్ఎం రమాదేవి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ విస్తరణ పనులు పరిశీలించిన ప్రభుత్వ విప్

» మూలవాగు పై బ్రిడ్జి నిర్మాణ పనులు, ప్రధాన రహదారి విస్తరణ, డబుల్ బెడ్ రూం నిర్మాణాల పరిశీలన
» అధికారులకు పలు సూచనలు
» భీమేశ్వర ఆలయంలో పూజలు, కోడె మొక్కుల చెల్లింపు





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఆలయ దక్షిణ భాగంలో భారీ యంత్రాలతో చేస్తున్న పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకు ముందు వేములవాడ ఆర్టీసీ డిపో సమీపంలోని నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మిస్తున్నారు? ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ఆరా తీశారు. మొత్తం రూ. 5 కోట్ల 61 లక్షల వ్యయంతో 144 ఇండ్లు నిర్మిస్తున్నామని అధికారులు తెలిపారు. అక్కడి నుంచి నేరుగా మూలవాగుపై నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి పనులను, వేములవాడ ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బస్ స్టాండ్ వరకు నిర్మిస్తున్న రోడ్డు, డ్రైనేజ్ పనులను పరిశీలించారు. భీమేశ్వర ఆలయంలో భక్తుల కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. షవర్లు, కళ్యాణకట్ట, క్యూ లైన్లు పరిశీలించి, ఆలయ ఈఓ, ఇంజనీరింగ్ అధికారులకు విప్, ఇంచార్జి కలెక్టర్ సూచనలు చేశారు.

**భీమేశ్వర ఆలయంలో పూజలు**
భీమేశ్వర ఆలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా విప్, ఇంచార్జి కలెక్టర్ కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ కు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, ఆలయ ఈఓ రమాదేవి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా మార్చినందుకు..


- సింగరేణిలో నిరసన అలజడి



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 25:**
కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోడీ సర్కార్ 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా మార్చినందుకు "సింగరేణిలో నిరసన" అలజడి మొదలయ్యింది. కార్మిక వర్గం కన్నెర్ర చేసింది. సింగరేణి వ్యాప్తంగా కార్మిక సంఘాలు "ఐక్యవేదికగా" ఏర్పడి బావులలో, డిపార్ట్మెంట్లలో "నల్ల బ్యాడ్జీలు" ధరించి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా టూ ఇంక్లైన్ బావికి వచ్చిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, రాగ వడ్డేపల్లి శంకర్ ఉపాధ్యక్షులు అధ్యక్షతన రంగు శ్రీనివాస్, గుండేటి శ్రీనివాస్, మెండ శ్రీను, శేషగిరి, కార్మికులకు నల్ల బ్యాడ్జిలు పెట్టి నాలుగు లేబర్ కోడ్స్ పత్రాలను దహనం చేశారు. ఈ మేరకు మిర్యాల రాజి రెడ్డి మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కట్టి బానిసలుగా చేసి ,బడా పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసం, ఈ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని, వెంటనే దీనిని రద్దు చేయాలని ,కార్మిక చట్టాలను కాపాడుకోవాలని, దానికి కార్మిక సంఘాలు కార్మిక వర్గాన్ని ఒకే తాటిపై నడిపించాలని, వెంటనే ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను నిలిపివేయాలని, లేదంటే కార్మికుల కోపానికి మరో యుద్ధం జరిగే సమయం ఆసన్నమైందని దీన్ని కేంద్ర ప్రభుత్వం గమనించాలని తెలిపాటు. ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల నాయకులు టీబీజీకేఎస్ పిట్ సెక్రటరీ ఉప్పులేటి తిరుపతి, పొన్నాల వెంకటయ్య, ఏఐటీయూసీ, సిరిపురం నరసయ్య, ఐఎన్టియుసి, అనవేని శంకర్ సిఐటియు సిఐటియు, మీసరాజు, దేవేందర్, భాస్కర్, టిప్పు, రాజు, ప్రసాద్, ప్రవీణ్, ప్రదీప్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర క్రీడా శాఖ మంత్రిని కలిసిన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్




EATALA RAJENDER
D.O.Lr No.155/ MP Malkajgiri, TG & Chairperson, JCOP, Dated: 25.11.2025
Shri Ashwini Vaishnav Ji,
Yours sincerely,
(EATALA RAJENDER)
Shri Ashwini Vaishnaw,
Hon'ble Minister of Railways, Information & Broadcasting
Rail Bhawan,
NEW DELHI

**తెలుగు వెలుగు ప్రతినిధి న్యూఢిల్లీ నవంబర్ 25**
న్యూఢిల్లీ, బుధవారం: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మంగళవారం నాడు కేంద్ర యువజన, క్రీడా మరియు కార్మిక శాఖ మంత్రి మన్సుక్ మాండవీయను న్యూఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కలిసి మేడ్చల్-అల్వాల్ పరిధిలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై పలు వినతిపత్రాలు అందజేశారు.మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి సమర్పించిన అభ్యర్థనను అనుసరించి, ఈటల రాజేందర్ మేడ్చల్ పాలిటెక్నిక్ కాలేజీకి ?5 కోట్లు, అలాగే రామంతాపూర్ పాలిటెక్నిక్ కాలేజీకి -?5 కోట్లుమొత్తం -10 కోట్ల నిధులను 'ఖేలో ఇండియా' పథకం కింద క్రీడా మైదానాలు మరియు అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణానికి మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా శిక్షణా సదుపాయాలు ఏర్పాటు చేయడం అత్యవసరం అని ఈటల రాజేందర్ ఈ సందర్భంగా చెప్పారు. క్రీడా రంగంలో భారత్ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లే దిశగా ఈ ప్రాజెక్టులు కీలకంగా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు.
ఈ వినతిపత్రాలపై స్పందించిన మంత్రి మాండవీయ, రాబోయే కేంద్ర బడ్జెట్‌లో ఈ నిధుల కేటాయింపుకు వెసులుబాటు కల్పించేందుకు సానుకూల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ భేటీలో బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి లో 31 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

- ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్య



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
కుటుంబ నియంత్రణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో ఉచిత కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరము ఏర్పాటు చేశారు. అందులో భాగంగా 31 మంది మగవారికి కుటుంబ నియంత్రణ కోతకుట్టులేని ఆపరేషన్ లు చేశారు. ఈ శిబిరంలో వేములవాడ, బోయినపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాలకు చెందిన ప్రజలు ఆపరేషన్లు చేయించుకున్నారు.ఈ శిబిరంలో డాక్టర్లు పెంచలయ్య, రమేష్, సంపత్ కుమార్,దివ్య పాల్గొన్నారు. శిబిరాన్ని విజయవంతం చేసిన మండల వైద్యులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలకు ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ పెంచలయ్య అభినందనలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ అండదండలతోనే ఇసుక మాఫియా రెచ్చిపోతున్నారు హరీష్ రావు


**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 25**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనువుల చెక్ డామ్ కూల్చివేతపై కాంగ్రెస్ ప్రభుత్వ అండదండలతోనే రాష్ట్రంలో ఇసుక మాఫియా ముఖం ఎర్రచేసే స్థాయిలో చెలరేగిపోతుందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. బుధవారం తనుగుల చెక్‌డ్యామ్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులపై నేరుగా యుద్ధం ప్రకటించినట్టే ఈ ఘటన ఉందని మండిపడ్డారు.
24 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన చెక్‌డ్యామ్‌ను ఇసుక మాఫియా బాంబులతో పేల్చివేయడం రాష్ట్ర పాలనపై పెద్ద ప్రశ్నార్థక చిహ్నాం నిలుపుతోందని హరీష్ రావు పేర్కొన్నారు. ఈ ఘటనతో సుమారు 2,000



ఎకరాల సాగు దెబ్బతిందని, వేలాది మంది రైతులు నష్టపోయారని తెలిపారు. చెక్‌డ్యామ్ కూల్చడంలో దుండగుల పాత్ర స్పష్టమైందని, వారిని వెంటనే అరెస్టు చేసి నష్టాన్ని వారి వద్ద నుంచే వసూలు చేయాలని డిమాండ్ చేశారు.
"కెసిఆర్ నిర్మిస్తే, రేవంత్ రెడ్డి కూల్చే పాలన వచ్చింది" అని హరీష్ రావు ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా టెర్రరిస్టులను మించిపోయే విధంగా అల్లర్లు సృష్టిస్తున్నా, ప్రభుత్వం మాత్రం చేతులెత్తేసి చూస్తూ కూర్చుంది



అని విమర్శించారు. రైతులు పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులు పక్కనపెట్టి ప్రభుత్వం నిద్రపోవడం దురదృష్టకరమని అన్నారు.
హుస్సేన్‌మియా చెక్‌డ్యామ్ కూల్చిన ఘటనలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుంటే, ఈ రోజు ఇలాంటి విధ్వంసం చోటుచేసుకునేదే కాదని హరీష్ రావు గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపైనా ఇలాంటి దుష్టచర్యలు జరిగాయేమో అన్న అనుమానం వ్యక్తం చేస్తూ, రెండు పిల్లర్లు కుంగిపోయినా ఇప్పటికీ మరమ్మతులపై చర్యలు



తీసుకోకపోవడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు.
ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇచ్చిన "ఏడాదికి ఆరు లక్షల ఎకరాలకు నీళ్ల ఇస్తాం" అనే హామీ పూర్తిగా విఫలమైందని హరీష్ రావు విమర్శించారు. రెండు సంవత్సరాలు గడిచినా ఒక లక్ష ఎకరాలకు కూడా నీరు అందకపోవడం ప్రభుత్వ వైఫల్యాన్ని మరోసారి రుజువు చేస్తోందని అన్నారు.
రేవంత్ రెడ్డి కాళేశ్వరం కూలిపోయిందని విమర్శిస్తూ, అదే కాళేశ్వరం భాగమైన మల్లన్నసాగర్ నుంచి 8,000 కోట్లు ఖర్చు చేసి మూసి నదికి నీరు ఎలా తీసుకురాగలమని ప్రశ్నించారు.
ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని, చెక్‌డ్యామ్ స్థానంలో వెంటనే కాపర్ డ్యామ్ నిర్మాణం చేపట్టి 2,000 ఎకరాలకు నీరు అందించే చర్యలు ప్రారంభించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.
ఈ సందర్శనలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, అలాగే ఎమ్మెల్యేలు రవిశంకర్, సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, దాసరి మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వ్యాయామ విద్యా ఉపాధ్యాయుల దినోత్సవం.

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 25**
భారతీయ వ్యాయామ విద్యా పితామహుడు హ్యారీ క్రో బక్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బత్తిని శ్రీధర్ గౌడ్, దారం గౌతంరెడ్డి, కోశాధికారి కంకటి అనూప్ కుమార్ లు కేక్‌ను కట్ చేసి తోటి వ్యాయామ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రమశిక్షణకు మారు పేరు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు అని కొనియాడారు. పీఈటీలు విద్యార్థులను కేవలం క్రమశిక్షణలోనే కాకుండా క్రీడారంగంలో వివిధ క్రీడల్లో వారికి శిక్షణనిచ్చి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ, ప్రపంచ స్థాయి పోటీల్లో రాణించే విధంగా తయారు



చేస్తున్న ఘనత వారికే దక్కిందన్నారు. క్రీడారంగంలో జిల్లాకు తెలంగాణ రాష్ట్రంలో అరుదైన స్థానం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైజింగ్ తెలంగాణలో భాగంగా జిల్లాను క్రీడారంగంలో తెలంగాణలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రైవేటు వ్యాయామ విద్య



ఉపాధ్యాయుల సంఘం గౌరవ అధ్యక్షులు కూరపాటి లక్ష్మీనారాయణ, సిలివేరి మహేందర్, ఉపాధ్యక్షులు కొరిమి సంతోష్ కుమార్, బార విద్యాసాగర్, సంయుక్త కార్యదర్శులు వికాస్, ఆనంద్ , సంఘం బాధ్యులు లక్ష్మి లక్ష్మి మైపాల్ , శివ, మహేందర్ , వినయ్ , రాకేష్ , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2025 సంవత్సరానికి గాను జిల్లా విద్యా శాఖ తరుపున ఉత్తమ వ్యాయామ విద్య ఉపాధ్యాయ అవార్డు పొందిన కొరిమి సంతోష్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవాలి రిటైర్డ్ ప్రిన్సిపల్ అంబరీష్ మంథని

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని నవంబర్ 25**
నేటి ఆధునిక కాలంలో సాంకేతిక విద్యను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని రిటైర్డ్ ప్రిన్సిపాల్ అంబరీష్ అన్నారు మంగళవారం మంథనిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో దాతలు అందజేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఈ కళాశాలలోనే ప్రిన్సిపల్ గా పనిచేసి పదవి విరమణ పొందాలని,తాను చిట్టచివరిసారిగా పనిచేసిన కళాశాలకు ఏదో ఒకటి చేయాలని ఉద్దేశంతో దాతలను సంప్రదించగా పది కంప్యూటర్లను అందజేశారన్నారు.వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సాంకేతిక రంగంలో దూసుకెళ్లాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ సలీం మాట్లాడుతూ తన గురువు గారైన అంబరీష్ విద్యార్థిలకు ఎంతో ఉపయోగకరమైన కంప్యూటర్లను అందించడంలో కీలక భూమిక పోషించారన్నరు. తమ కళాశాలకు కంప్యూటర్లు అందజేసిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ శ్రీరామబట్ల అనిరుద్,. వ్యాపారవేత్త వడివేల్ సేవాచి, టెక్నికల్ ఇంజనీర్ ప్రశాంత్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు






## ఎన్నికలు విధులు అధికారులు నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి

**– రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**– గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో అధికారులకు శిక్షణ**

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
రానున్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లో అధికారులు నిస్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గ్రామ పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసీసీ)పై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ



ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొనకూడదని స్పష్టం చేశారు. విధుల్లో భాగంగా ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ లు సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా వీడియో ఫుటేజ్ తీసుకోవాలని, ఏమాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకొని, వీడియో తీసి పంచనామా చేయాలని, అనంతరం పట్టుకున్న డబ్బుకు సంబంధించి రసీదు అందజేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారం, ర్యాలీలకు అనుమతి ఇవ్వడం, వాటిని పరిశీలించడంపై తెలియజేశారు. ఆయా మండలాల నోడల్ ఆఫీసర్లు తమ నివేదికను ప్రతి రోజు పంపించాల్సి ఉంటుందని తెలిపారు. ఎంసీసీ నోడల్ ఆఫీసర్ గా డీఆర్డీఓ శేషాద్రి నియమించారు. జిల్లా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, డిప్యూటీ సీఈఓ గీత, డీపీఓ షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లే గ్రంథాలయంగా మార్చిన రిటైర్డ్ టీచర్

**– సన్మానించిన ద్రోణ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
తన ఇల్లునే గ్రంథాలయంగా మార్చుకొని తన తల్లిదండ్రులు వీరగోని హనుమమ్మ బసవయ్యల పేరు మీదుగా ఉచితంగా వేములవాడ పట్టణంలో 50 సంవత్సరాలుగా సేవలందిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న రిటైర్డ్ టీచర్ వీరగోని ఆంజనేయులు గౌడ్ ను పట్టణంలోని ద్రోణ పబ్లిక్ స్కూల్ యాజమాన్య ఘనంగా సన్మానించింది. మంగళవారం స్కూల్ విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా గ్రంథాలయానికి చేరుకొని సుమారు రెండు లక్షల పుస్తక భాండాగారాన్ని చూసి తరించారు. విద్యార్థులతో తన జీవిత అనుభవాలతో పాటు పుస్తక సేకరణ అభిరుచులను పంచుకున్నారు. ఈ నేపథ్యంలో ఇల్లే గ్రంథాలయంగా చేసుకొని తాళపత్ర పురాతన గ్రంథాలతో పాటు అనేకమైన కాంపిటేటివ్ పుస్తకాలను చూసి ఉపాధ్యాయులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విజయవంతంగా వృద్ధాప్యంలో కూడా పౌర గ్రంథాలయాన్ని నడిపిస్తున్న తీరు ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని ద్రోణ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కొడుక రమేష్,డైరెక్టర్ ఉగిలే నాగరాజులు అన్నారు.రిటైర్డ్ టీచర్ ఆంజనేయులు గౌడ్ విద్యార్థులకు పలు విలువైన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు,
విద్యార్థులు ఉన్నారు.



## మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో మార్పు..

**-అందోల్‌లో వడ్డీ లేని రుణాల పంపిణీ**
**-రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**

**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో నిజమైన మార్పు వస్తుందని, మహిళా సాధికారతే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా అందోలు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. మహిళా ఉన్నతి, తెలంగాణ ప్రగతి మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గంలోని 4039 మహిళా సంఘాలకు గాను రూ.4.52 కోట్లు, జిల్లాలో 15909 సంఘాలకు మొత్తం రూ.18.25 కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.




స్వయం సహాయక సంఘాలు ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శకాలు అవుతున్నాయన్నారు. పావలా వడ్డీ రుణాలను ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిదేనని, 1994లోనే మహిళా సంఘాలను బలోపేతం చేసిన ప్రభుత్వ నాయకత్వం ఆయనదే కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం కూడా సంఘాలకు మద్దతు ఇచ్చిందని అయితే గత పది సంవత్సరాలుగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల గురించి మాటే లేకుండా పోయిందన్నారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను తిరిగి ఆర్థికంగా బలపరుస్తోందని మంత్రి దామోదర్ పేర్కొన్నారు.
అభయహస్తం, ఆమ్ ఆద్మీ బీమా, గృహ జ్యోతి, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు క్యాంటీన్లు%-%పెట్రోల్ పంపుల కేటాయింపు, సన్న బియ్యం, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గ్రూపులకు భాగస్వామ్యం ప్రజా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలని ఆయన గుర్తుచేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు ఇందిరమ్మను అత్యధిక మెజార్టీతో ఎన్నుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇందిరమ్మ ఉక్కు మహిళ బ్యాంకులను జాతీయాకరించిన ఘనత ఆమెదే అన్నారు. భూమిలేని పేదలకు భూములు కేటాయించి వారి జీవితాల్లో వెలుగులు నింపింది కూడా ఇందిరమ్మే అని మంత్రి తెలిపారు. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తుండటం, సుల్తాన్‌పూర్‌లో జేఎన్టీయూ, నర్సింగ్, పాలిటెక్నిక్, మోడల్ కాలేజీల ఏర్పాటు, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ ఆస్పత్రుల అప్‌గ్రేడేషన్ ప్రాధాన్యతతో కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. మహిళలు బాధ్యత, నిబద్ధత, కుటుంబాలను నిలబెట్టే శక్తి కలిగినవారు. ఆలోచన శక్తి మహిళల్లో అపారంగా ఉంటుందని, వారిని విద్యావంతులుగా చేసి నైపుణ్యాలను పెంపొందిస్తే సమాజ అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ప్రపంచంలో ఏ దేశమైనా మహిళా సాధికారత ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతుందని మంత్రి పేర్కొన్నారు. మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్యలు జాతీయ రహదారుల వెంట ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి దరఖాస్తు చేయాలని సూచిస్తూ, ఆ భూములపై మహిళా సంఘాలు వ్యాపారాలు చేపట్టేందుకు రుణాల అవకాశాలు అందిస్తామన్నారు. మహిళలు కొత్త వ్యాపార ప్రణాళికలు రూపొందించి మరిన్ని రంగాల్లో ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడతల్లో రూ.50 కోట్లు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయనుందని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం మా ప్రభుత్వ ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు.

## హద్దు దాటి నిర్మించిన కట్టడం కూల్చివేత

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ బ్రిడ్జి నుండి రాజన్న ఆలయం వరకు 80 ఫీట్ల ప్రధాన రహదారి నిర్మించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం భవన యజమానులతో చర్చించి వారికి నష్టపరిహారాన్ని చెల్లించి గతంలో కూల్చివేతలను చేపట్టి, హద్దులను ఏర్పాటు చేసింది. అట్టి హద్దులను దాటి పట్టణంలోని వేణుగోపాల స్వామి గుడి ఎదురుగా ఓ భవని యజమాని నిర్మాణం చేపట్టగా ఆ నిర్మాణాన్ని మంగళవారం వేములవాడ టౌన్ ప్లానింగ్ అధికారి అన్సర్ నేతృత్వంలో మున్సిపల్ అధికారులు జెసిబి సహాయంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారి అన్సర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన హద్దు దాటి ఎవరైనా నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు నిర్మాణాలను కూల్చివేస్తామని తెలిపారు.






# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు

1. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలో ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.
ఔటర్ రింగ్ రోడ్ లోపల బయట, ఓఆర్ఆర్ ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) GHMC లో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.
అందుకు అవసరమైన జీహెచ్ఎంసీ యాక్ట్, తెలంగాణ మున్సిపల్ యాక్ట్ లకు సవరణలు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
2. రాష్ట్రంలో ఇప్పుడున్న NPDCL, SPDCL... రెండు డిస్కమ్లతో పాటు కొత్తగా మూడో డిస్కమ్ ఏర్పాటు చేసేందుకు ఈ రోజు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, మిషన్ భగీరథ, సురక్షిత మంచి నీటి పథకాలు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ సీవరేజ్ బోర్డ్ పవర్ కనెక్షన్లన్నీ కొత్త డిస్కమ్ పరిధిలోకి వస్తాయి.
3. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్, రాబోయే పదేండ్లకు అవసరమయ్యే విద్యుత్తు సరఫరా, విద్యుత్తు ఉత్పత్తి అంచనాలను కేబినేట్ సమగ్రంగా చర్చించింది. విద్యుత్తు విభాగం అధికారులు సమగ్రంగా సమర్పించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ను పరిశీలించింది.
పునరుత్పాదక విద్యుత్తు వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నిబంధనల ప్రకారం.. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా 3000 మెగా వాట్ల సోలార్ పవర్ కొనుగోలుకు వీలైనంత తొందరగా టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకుంది.
అయిదు ఏళ్ల పాటు విద్యుత్ సరఫరా చేసే కాల పరిమితి ఒప్పందాలతో ఈ టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయించింది.
4. సోలార్ పవర్ తరహాలోనే పంప్డ్ స్టోరేజ్ పవర్ వినియోగం పెంచాల్సి ఉంది. 2000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ కొనుగోలుకు టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకుంది.
అయిదేళ్ళ కాల పరిమితితోనే ఈ టెండర్లు కూడా పిలవాలని కేబినెట్ నిర్ణయించింది
రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకు వచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్ల వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది.
రాష్ట్రంలో 10 వేల మెగా వాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది.
ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్ ను ముందుగా మన డిస్కమ్ లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది.
5. రాష్ట్రానికి వచ్చే కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ లో భాగంగా రాష్ట్ర మంత్రివర్గం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది.
కొత్తగా స్థాపించే పరిశ్రమలు తమకు అవసరమైన విద్యుత్తును తమతంట తామే సొంతంగా ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించింది.
కొత్త పరిశ్రమలు క్యాప్టివ్ పవర్ జనరేషన్ కు అప్లై చేసుకుంటే వెంటనే అనుమతి ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యానికి సంబంధిత ఎలాంటి గరిష్ఠ పరిమితి లేదు.
ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలకు ఇప్పుడున్న విధానంలోనే విద్యుత్ సరఫరా జరుగుతుంది.
6. రామగుండం థర్మల్ పవర్ స్టేషన్లో కొత్తగా నిర్మించే 800 మెగావాట్ల ప్లాంట్ ను ఎన్టీపీసీ అధ్వర్యంలో చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. పాల్వంచ, మక్తల్ లోనూ ఎన్టీపీసీ అధ్వర్యంలో విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించింది.
ఎన్టీపీసీ కి ఈ యూనిట్ నిర్మాణం అప్పగిస్తే ఎంత విద్యుత్ యూనిట్ రేట్ పడుతుంది.. జెన్ కో ద్వారా చేపడితే ఎంత రేట్ పడుతుందో.. ముందుగా అంచనాలు వేసుకొని తుది పరిశీలన చేయాలని కేబినెట్ నిర్ణయించింది.
7. హైదరాబాద్ లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే బెంగుళూరు లో అండర్ గ్రౌండ్ విద్యుత్తు కేబుల్ సిస్టమ్ ఉంది. ఇటీవలే అక్కడ అమలు చేసిన విధానాన్ని అధికారులు అధ్యయనం చేసి వచ్చారు.
అక్కడ అమలు చేసిన విధానం ప్రకారం GHMC పరిధిలో అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటుకు దాదాపు రూ. 14 వేల 725 కోట్ల ఖర్చు అవుతుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.
హైదరాబాద్ సిటీని విద్యుత్ సర్కిళ్ల వారీగా మూడు విభాగాలుగా విభజించుకొని.. ఈ ప్రాజెక్ట్ చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. విద్యుత్ తో పాటు టీ ఫైబర్, వివిధ కేబుల్ నెట్వర్క్ వైర్లన్నీ అండర్ గ్రౌండ్లోనే ఉండేలా చేయాలని, ఆ కంపెనీలతో సంప్రదింపులు జరపాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించి వర్కింగ్ ప్లాన్ రెడీ చేయాలని అధికారులను ఆదేశించింది.
8. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్ద నల్లబెల్లి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ బీసీ యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి 20.28 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
9. ములుగు జిల్లా ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో స్పోర్ట్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
10. జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో కొత్తగా అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న 56 ఏటీసీ లతో పాటు కొత్తగా 6 ఐటీఐలలో ఏటీసీ లను ఏర్పాటు చేయాలని నిర్ణయం. తీసుకుంది

# సింగరేణిలో రాష్ట్రంలోనే మొట్టమొదటి సోలార్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్

**రెండు మూడు రోజుల్లో ప్లాంటు ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి**
**రాష్ట్ర ప్రభుత్వ చొరవతో సింగరేణిలో ఏర్పాటు చేసిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎస్ఎస్)**
**మందమర్రి సింగరేణి సోలార్ ప్లాంట్ లో ఏర్పాటు**
**ఏడాదికి 90 లక్షల యూనిట్ల సోలార్ విద్యుత్ సద్వినియోగం**
**సుమారు 70 లక్షల రూపాయల వరకు ఆదా**
**ట్రయల్ రన్ విజయవంతం కావడంతో సింగరేణి వ్యాప్తంగా బీఈఎస్ఎస్ ల ఏర్పాటుకు సన్నద్ధం : సీఎండీ ఎన్.బలరామ్**

పగటిపూట ఉత్పత్తి జరిగే సోలార్ విద్యుత్తులో వినియోగించబడని విద్యుత్తును ఉచితంగా గ్రిడ్ కు సరఫరా చేయకుండా, బ్యాటరీలో నిలువ చేసుకొని, అవసరమైనప్పుడు వాడుకునే అవకాశం కలిగించే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను రాష్ట్రంలోనే తొలిసారిగా సింగరేణిలో ప్రారంభించనున్నారు. పునరుత్పాదక విద్యుత్తు పెంపుదల కోసం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేస్తున్న విశేషమైన కృషిలో భాగంగా సింగరేణి కాలరీస్ కంపెనీ మందమర్రి ఏరియాలో గల తన 28 మెగావాట్ల



సోలార్ పవర్ ప్లాంట్ కు అనుబంధంగా ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎస్ఎస్) ను ఇటీవల ఏర్పాటు చేసింది. ఇది ఒక మెగావాట్ సామర్థ్యం కలిగిన ప్రయోగాత్మక ప్లాంట్. దీనిని రెండు మూడు రోజుల్లో ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

బీఈఎస్ఎస్ ఎందుకు? ఉపయోగం ఏమిటి?

రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్తుకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని సింగరేణితో సహా పలు రాష్ట్ర సంస్థలు సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నాయి. సింగరేణి సంస్థ ఇప్పటికే తన ఏరియాల్లో 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. ఇవి సమర్థంగా పనిచేస్తూ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ విధంగా ఉత్పత్తి చేసే విద్యుత్తును తెలంగాణ ట్రాన్స్ కో గ్రిడ్ ద్వారా అనుసంధానం చేసి సరఫరా చేస్తున్నారు. అయితే సింగరేణిలో డిమాండ్ లేని సమయాల్లో ఉత్పత్తి అవుతున్న సోలార్ విద్యుత్ ను గ్రిడ్కు ఉచితంగా సరఫరా చేయడం జరుగుతోంది. ఇలా మిగిలిపోయిన సోలార్ విద్యుత్తును పూర్తిగా సద్వినియోగం చేసుకోవడానికి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ద్వారా నిల్వ చేసి గరిష్ట విద్యుత్ వినియోగం ఉండే సమయం లో కంపెనీ అవసరాలకు వినియోగించడం జరుగుతుంది.



సాంకేతికపరంగా బీఈఎస్ఎస్ అత్యాధునికమైన సోలార్ విద్యుత్తు నిల్వ మరియు పొదుపు వ్యవస్థగా పేర్కొనవచ్చు.

రాష్ట్ర ప్రభుత్వం వారు త్వరలో పెద్ద ఎత్తున సుమారు 250 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని సంకల్పించిన నేపథ్యంలో మందమర్రిలో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 1 మెగావాట్ బ్యాటరీ ఎనర్జీ సిస్టమ్ ఒక తొలి అడుగుగా భావించవచ్చు. సుమారు 2.73 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ వలన సింగరేణి సంస్థ ఏడాదికి సుమారుగా వినియోగించబడని 9.1 లక్షల యూనిట్ల సోలార్ విద్యుత్తును సద్వినియోగం చేసుకుంటూ 70 లక్షల రూపాయల వరకు ఆదా చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. రాష్ట్రంలో అనేక సోలార్ విద్యుత్తు ప్లాంట్లు ఉన్నప్పటికీ తొలిసారిగా బీఈఎస్ఎస్ ఏర్పాటు చేసే అవకాశం తమకు కల్పించినందుకు సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు లకు తమ ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో సింగరేణి వ్యాప్తంగా అనువైన చోట్ల ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

# మాదారం గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ



**మాజీ సర్పంచ్ బోయిని నర్సింలు**

**తెలుగు వెలుగుపరిగి:నవంబర్ 25**
పరిగి మండలం మాదారం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరలను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం మహిళా సంఘం సభ్యులకు మాదారం గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిని నర్సింలు స్థానిక నాయకులతో కలిసి చీరలు పంపిణీ చేశారు.ఇందిరమ్మ చీరలు పొందిన మహిళలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు బేకరీ ఆనందం, సీనియర్ నాయకులు గొడుగు రాములు,డ్వాక్రా సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకం



**తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి నవంబర్ 25**
చెగుంట మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గా తాడేం వెంగళరావు ను దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి,తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి రేపక తిరుపతి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాయి,సీనియర్ నాయకులు విజయ్ పాల్ రెడ్డి,పంది రాజు, తదితరులు ఉన్నారు.....

# ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్


**తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి నవంబర్25,.**



చేగుంట మండలంలోని అనంతసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయ పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలకు ఇందిరమ్మ చీరలను అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మసాయిపెట్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి లబ్దిదారుకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా మరింత శక్తివంతంగా నిలవాలనే లక్ష్యంతో ఇలాంటి పంపిణీ కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వివో, విఓఏలు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 26న బీసీ రిజర్వేషన్లను మంట కలుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు

ఈమధ్య ప్రకటించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను విషయంలో ముఖ్యమంత్రి రెండు కోట్ల మంది బీసీల జీవితాలలో తో ఆడుకుంటున్నారు ఆగం చేస్తూ వారిని అగ్నికి ఆహుతి చేస్తున్నట్లుగా ఉందిమొత్తం బీసీల ఆత్మ గౌరవం పై దెబ్బదెబ్బ కొట్టారుముందేమో బీసీల కామారెడ్డి డిక్లరేషన్ అన్నారు ఆ తర్వాత స్థానిక సంస్థలు విద్యా ఉద్యోగం 42 శాతం రిజర్వేషన్లు అన్నారు కానీ ఇది తొమ్మిదో షెడ్యూల్లో పెట్టించి పోరాడకుండా రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా లేని పనికిరాని చట్టాలు చేసి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కోర్టుల ముందు చల్లగా వేసిల



జై బీసీ | జై భారత రాజ్యాంగం | జై బహుజన

42% బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి

Off Ad- 504, Snehanilayam, C Lane, DD Colony, Baghamberpet, Hyderabad - 500 007.

Justice V.Eshwariah, Hon'ble chairman | T.Chiranjeevulu (Rtd IAS), President | Dr.Visharadan Maharaj, Hon'ble Vice chairman | B.Balraj goud, Working President

మీడియా నోట్

తేది: 25-11-2025
హైదరాబాద్.

BC రిజర్వేషన్ లను మంట కలుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా...
నవంబర్ 26న రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు...

ఈ మధ్య ప్రకటించిన 42 % BC రిజర్వేషన్ ల విషయంలో ముఖ్యమంత్రి 2 కోట్ల మంది BC ల జీవితాల తో ఆడుకుంటూ, ఆగం చేస్తూ వారిని అగ్నికి ఆహుతి చేస్తున్నట్లుగా ఉంది. మొత్తంగా BC ల ఆత్మగౌరవంపై దెబ్బ కొట్టారు. ముందేమో "BC ల కామారెడ్డి డిక్లరేషన్" అన్నాడు, ఆ తర్వాత స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగ 42% రిజర్వేషన్లు అన్నాడు, కానీ ఇది 9వ షెడ్యూల్లో పెట్టించి పోరాడకుండా రాజ్యాంగ బద్ధత, చట్ట బద్ధత లేని పనికిరాని చట్టాలు చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. అని కోర్టు ల ముందు చెల్లక BC ల పరువు తీసి BC ల నోట్లో మన్ను కొట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.

BC లు 42 % స్థానిక సంస్థల స్థానాల్లో పోటీలో పాల్గొనొచ్చు అని BC నాయకులంతా ఆశ పడ్డారు. కానీ ఆ సీట్లన్నీ ఇప్పుడు OC లకు కేటాయించారు. ఏమిటీ ఈ నమ్మక ద్రోహం..?

BC లకు 42% రిజర్వేషన్ లు ఇవ్వకుండా... BC, SC, ST ల రిజర్వేషన్ లు 50% పరిమితి ని మించకూడదు అని మొన్న తెచ్చిన GO 46 ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.
BC ల పట్ల ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తూ, BC లకు నమ్మకద్రోహం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై నవంబర్ 26న అంటే రేపు "రాజ్యాంగ దినోత్సవం" రోజున రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలలో అంబేడ్కర్ విగ్రహాల వద్ద లేదా కలెక్టరేట్ల ముందు నిరసన ధర్నా చేయాలని పిలుపునిస్తున్నాం. ఇదే కార్యక్రమం 27 న మండల కేంద్రాలలో కూడా చేయాలని పిలుపునిస్తున్నాం.
మిగతా అన్ని BC, SC, ST సంఘాల్ని, సామాజిక కార్యకర్తలను, పౌర సమాజాన్ని కలుపుకొని నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయగలరు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టండి, ప్రేక్షక పాత్ర వహిస్తున్న BRS, BJP పార్టీ లను కూడా ఎండగట్టండి.

BC రిజర్వేషన్ల ను 23 % తగ్గించిన GO నెంబర్ 46 ను తక్షణం రద్దు చేయాలి. ఎన్నికలు వెంటనే ఆపేయాలి.

42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి

(Justice V.Eshwariah) (T.Chiranjeevulu (Rtd IAS)) (Dr.Visharadan Maharaj) (B.Balraj goud)

Contact: 9700644644, 8008213173, 9949233955

పరువు తీసి బీసీల నోట్లు మట్టి కొట్టింది కాంగ్రెస్ ప్రభుత్వంబీసీలు 42 శాతం స్థానిక సంస్థల స్థానాల్లో పోటీలో పాల్గొనొచ్చు అని బీసీ నాయకులంతా ఆశపడ్డారు కానీ ఆ సీట్లన్నీ ఇప్పుడు ఓసి లకు కేటాయించారు ఏమిటి నమ్మకద్రోహం బీసీల 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా బీసీ ఎస్సీ ఎస్టీ ఇలా రిజర్వేషన్లు 50% పరిమితిని మించకూడదు అని మొన్న తెచ్చిన జీవో 46ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం బీసీల పట్ల ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తూ బీసీలకు నమ్మకద్రోహం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై నవంబర్నవంబర్ 26 అంటే రేపు రాజ్యాంగ దినోత్సవం రోజున రాష్ట్రములోని అన్ని జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాల వద్ద లేదా కలెక్టరేట్ల ముందు నిరసన ధర్నాలు చేయాలని పిలుపునిస్తున్నాం ఇదే కార్యక్రమం 27న మండల కేంద్రాలలో కూడా చేయాలని పిలుపునిస్తున్నాం. మిగతా అన్ని బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాల్ని సామాజిక కార్యకర్తలను పౌర సమాజాన్ని కలుపుకొని నిరసన కార్యక్రమాలు విజయం చేయగలరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండ కట్టండి ప్రేక్షక పాత్ర వహిస్తున్న బిజెపి బీఆర్ఎస్ పార్టీలను కూడా నిలదీయాల్సిన అవసరం ఉంది
బీసీ రిజర్వేషన్లను 23% తగ్గించి జీవో నెంబర్ 46 ను తక్షణం రద్దు చేయాలి ఎన్నికలను వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి చైర్మన్ జెస్సి ఈశ్వరయ్య అధ్యక్షులు చిరంజీవులు రిటైర్డ్ ఐఎస్ గౌరవ చైర్మన్ విశారదను మహారాజ్ ,వర్కింగ్ చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, దుర్గయ్య గౌడ్, చీమకుర్తి రాజు, కేవి గౌడ్, బైరు శేఖర్, అంబాల నారాయణ గౌడ్, ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్ లున్నారు

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించిన హౌసింగ్ ఏఇ,రియాజుద్దీన్



**తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి నవంబర్ 25,**
చేగుంట మండలంలోని చందాయిపేట్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద 30 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు,
ఇందిరమ్మ కమిటీ సభ్యులతో హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్ సమావేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయడం విషయమైసమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఏఈ రియాజుద్దీన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో భాగంగా లబ్దిదారులకు ఎదురవుతున్న సమస్యలను లబ్ధిదారులతో అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యి ఇప్పటివరకు మార్కింగ్ చేయని లబ్దిదారులతో ఆయన చర్చించారు. త్వరగా మార్కింగ్ పనులను పూర్తి చేసుకోవాలన్నారు. మార్కాట్ చేసి ఇప్పటివరకు ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించనిలబ్దిదారులు నిర్మాణాలను ప్రారంభించాలని సూచించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు హౌసింగ్ ఏఈ ని మాకు కేవలం ఇసుక తోనే ఇబ్బంది అవుతుందని మాకు త్వరలో ఈ సమస్యను పరిష్కరించాలని కోరగా, వెంటనే స్పందించిన ఏ ఈ మీకు రెండు రోజుల్లో ఎంపీడిఓ తో మాట్లాడి ఇసుక ఇస్తానని చెప్పారు
ఈ సమావేశంలో గ్రామపంచాయతీ సెక్రటరీ కృష్ణ, హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్ , , కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ ఇందిరమ్మ చీరల పంపిణి

**చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి**

షాబాద్ మండలం అప్పిరెడ్డి గూడ : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇంటింటికి ఇందిరమ్మ చీరలను అందించడం జరుగుతుందని కాంగ్రెస్ వనాయకులు .ఇందిరమ్మ చీరల పంపిణిలో భాగంగా షాబాద్ మండలంలోని అప్పారెడ్డి గూడ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ,సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘం ద్వారా మహిళలకు చీరలను పంపిణి చేశారు. మండలంలోని ప్రతి ఇంటికి ఇందిరమ్మ చీరను అందిస్తామని,ప్రస్తుతం మహిళా సంఘ సభ్యులకు ఇవ్వడం జరుగుతుందని,అనంతరం తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 సంవత్సరలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను అందిస్తామని అనరు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.తిరుమలపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు ఇంద్ర



అమ్మ చీరల పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఊరిలోని మహిళలు పాల్గొనారు. షాబాద్ మండలం రుద్రారం గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రతి గ్రామంలో ప్రతి మహిళకు నాణ్యమైన చీరలు అందించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సంతోషకరమైన విషయం కట్టుకున్న ప్రతి మహిళ గర్వపడే విధంగా ఉండేలా తయారు చేయడం హర్షనీయం చిరలు తీసుకున్న మహిళలు సంతోషం వ్యక్తం చేశారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చిన ఇందిరమ్మ చీరలు చాలా బాగున్నాయి అని మహిళలు సంతోష పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ రుద్రారం గ్రామ అధ్యక్షులు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో
మహిళా సంఘం గ్రామ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్.



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో 2 లక్షల 22 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కె సాబేర బేగం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పేదలకు ప్రభుత్వం చేస్తున్న అతిపెద్ద సహాయమని అన్నారు అత్యవసర చికిత్సల కోసం ఎల్ఓసి లను కూడా ప్రభుత్వం ద్వారా ఇప్పించడం జరుగుతుందన్నారు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పది లక్షల రూపాయల వరకు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స చేయించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య మాజీ ఉపసర్పంచ్ మహేందర్ నాయకులు నారాయణరెడ్డి ఎస్.కె గౌస్ మల్లారెడ్డి దొమ్మాటి రాజు పాల్గొన్నారు

# అపరిశుభ్రతతో గ్రామస్తులకు తీవ్ర ఇబ్బంది

సంగారెడ్డి జిల్లా హతుర మండలం కాసాల గ్రామంలో అపరిశుభ్రత సమస్య గ్రామానికి సమీపంలో ఉన్న దేవులపల్లి దగ్గర సుగుణ కంపెనీ నుంచి వస్తున్న దుర్వాసన వల్ల గ్రామస్తులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు గ్రామస్తులు అనేక సార్లు కంపెనీ యజమాన్యం ని మరియు అధికారులను మరియు ఎమ్మెల్యేను. అడిషనల్ కలెక్టర్ ను. ఎంపీడీవోను కలిసి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు దుర్వాసన కారణంగా పొల్యూషన్ బయటికి వచ్చి చిన్న పిల్లలు సహా ప్రతి ఒక్కరు తీవ్ర ఇబ్బంది పడడం జబ్బుల పాలవ్వడం జరుగుతుంది ఇప్పుడు వచ్చేది వర్షాకాలం కారణంగా ఈ అపరిశుభ్రత వల్ల గ్రామస్తులు ఇంకా ఎక్కువ రోగాల బారిన పడటం అవుతుందని కంపెనీ యజమాన్యానికి అధికారులకి ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు కంపెనీ యజమాన్యానికి ఎన్నిసార్లు చెప్పినా




పట్టించుకోవడం లేదు ఎన్ని ఫోన్లు చేసినా ఏమాత్రం సమాధానం ఇవ్వడం లేదు సుగుణ కంపెనీ కంపెనీ వాళ్లతోనే మాట్లాడితే ఆ కంపెనీ ఇప్పుడు కట్టలేదు జయలలితా ముఖ్యమంత్రి ఉన్నప్పుడు కట్టిన సుగుణ కంపెనీ అని మేనేజర్ కి ఎంత చెప్పినా అధికారులు మమ్మల్ని ఏమి చేయలేరని ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని అన్నారు ఏ పార్టీ ఉన్నా గాని మా కంపెనీ మీద ఎవరు ఏం చేయలేరు అని సమాధానం ఇస్తున్నారు మా కంపెనీ సుగుణ కంపెనీకి బి ఆర్ ఎస్ మజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన ఎమ్మెల్యే చెప్పిన ఎంపీ చెప్పిన తెలంగాణలో ఎంతమంది ఎమ్మెల్యేలు ఎంపీలు మినిస్టర్లు ఎవరికి చెప్పిన ఎవరు మ కంపెనీ మీద చర్యలు తీసుకోలేరని ఎంతమంది వచ్చినా మా కంపెనీ నా ఇష్టం అని సమాధానం ఇస్తున్నారు ఎమ్మెల్యేకి. ఎంపీలకు. అధికారులకు. ఎంపీడీవో. పొల్యూషన్ అధికారులకి ఎవరికీ చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు పొల్యూషన్ డిపార్ట్మెంట్ కి చెప్పాను హెడ్ ఆఫీస్ కుట వాట్సప్ చేశాను ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు అధికారులు పట్టించుకోవడం లేదు ఇప్పటికి నేను వాల్తా ఐదు సార్లు పెట్టాను వార్త ఇప్పటికైనా అధికారులు పట్టించుకోవాలని గ్రామస్తులు ప్రజలు అందరూ కోరుతున్నారు

# కుంగిన బేస్మెంట్... బయటపడిన బిఆర్ఎస్ వైఫల్యం!

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరీమ అగ్రవాల్ సురక్షితం**



వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు కలెక్టర్ గరీమ అగ్రవాల్ గారితో కలిసి డబుల్ బెడ్రూమ్ నిర్మాణాలను సమీక్షిస్తున్న సమయంలో–బిఆర్ఎస్ హయాంలో వేసిన నాసిరకం బేస్మెంట్ ఒక్కసారిగా కూలిపోవడం, గత ప్రభుత్వ పనితనం ఎంత అజాగ్రత్తగా ఉందో స్పష్టంగా చూపించింది. నిరుపేదల కోసం కట్టాల్సిన ఇళ్ళు మధ్యలోనే ఆగిపోవడం, నాసిరకం మెటీరియల్ వినియోగం, పర్యవేక్షణ లేకపోవడం అన్నీ గత ప్రభుత్వ వైఫల్యాల నీడలు.ఇవే ఇళ్లు పూర్తి అయ్యి ప్రజలు నివసించి ఉండి ఉంటే, పెద్ద ప్రమాదం జరిగేదన్నది తథ్యం.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆగిపోయిన పనులను పునఃప్రారంభించి, నాణ్యత – భద్రత – పారదర్శకత. మూడు సూత్రాలతో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తోంది.

## వడ్డీ లేని రుణాలు చిన్న వ్యాపారులకు, మహిళలకు, యువతకు పెద్ద అవకాశాలు

చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రం కేజిఆర్ గార్డెన్ లో మహిళలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన “చేవెళ్ళ శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య మధుసూదన్ రెడ్డి “చేవెళ్ల,శంకర్ పల్లి,షాబాద్ మరియు మొయినాబాద్ మండలలకు చెందిన 3245 మహిళా సంఘాలకు 3 కోట్ల 69 లక్షల 21 వేల 7 వందల 62 రూపాయలు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసారు.. వడ్డీ లేని రుణాలపై ప్రసంగంఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య గారు మాట్లాడుతూప్రియమైన అక్కచెల్లెమ్మలారా మన ప్రాంత అభివృద్ధి, మన ప్రజల ఆర్థిక ప్రగతి కోసం ప్రభుత్వం చేపట్టిన అత్యంత ముఖ్యమైన సంక్షేమ కార్యక్రమాలలో వడ్డీ లేని రుణాలు ఒకటి.మన గ్రామాల్లో, పట్టణాల్లో చిన్న వ్యాపారాలు చేసే వారు, కూలి జీవనం సాగించే వారు, మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలుఇవాల్టికి కూడా అధిక వడ్డీ రేట్లకు అప్పులు తీసుకుని ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మనందరికీ తెలుసు. అదే సమయంలో, చిన్న వ్యాపారాన్ని పెద్దగా మార్చే శక్తి ఉన్నా, ఆర్థిక సాయం లేనందువల్ల ఎంతో మంది వెనుకబడిపోతుంటారు.ఈ పరిస్థితులను మార్చేందుకు%ా%ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయం %–% వడ్డీ లేని రుణాలు.ఈ పథకం ప్రత్యేకతలు చిన్న వ్యాపారులకు, మహిళలకు, యువతకు పెద్ద అవకాశాలు వడ్డీ లేకుండా



వ్యాపారాన్ని పెంచుకునే సౌలభ్యంస్వయం ఉపాధికి ఉత్తమ అవకాశంఅప్పుల బాదిలోనుండి ప్రజలను బయటకు తీసే పథకంమీ అందరిలో ప్రతీ ఒక్కరికి ఈ పథకాలు చేరడం నా కర్తవ్యం,మన నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి, ప్రతి సంఘానికి, ప్రతి కుటుంబానికి ఈ పథకం ప్రయోజనం అందేలా నేను స్వయంగా పర్యవేక్షిస్తున్నాను.ఏ మహిళ, ఏ యువకుడు వ్యాపారం పెట్టాలనుకున్నా, అభివృద్ధి చెందాలనుకున్నావారికి ఆర్థిక అడ్డంకి ఉండకూడదు!అదే భావంతో,వడ్డీ లేని రుణాల అమలులో పారదర్శకత, వేగం, సహకారం ఇవన్నీ ప్రాధాన్యంగా తీసుకుంటున్నాం.మన ప్రాంతంలో చిన్న చిన్న వ్యాపారాల నుంచి పెద్ద పరిశ్రమల వరకు..స్వయం ఉపాధి నుంచి కుటుంబ ఆదాయం పెరుగుదల వరకు%ా%ప్రతి రంగంలో ఓ కొత్త మార్పు తీసుకురాగల శక్తి ఈ వడ్డీ లేని రుణాల్లో ఉంది.మన ప్రజలు ముందుకు రావాలి.ప్రభుత్వం ఇచ్చే అవకాశాలను వినియోగించుకోవాలి.మన ప్రాంతాన్ని ఆర్థికంగా బలంగా నిలపాలి.పేద ప్రజల కోసం, మధ్యతరగతి కోసం, మహిళల కోసం, యువత కోసం వడ్డీ లేని రుణాలు ఒక ఆశాకిరణం.ఈ పథకం ప్రతి కుటుంబంలో వెలుగులు నింపేలా, కృషి చేస్తాను.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు..

# గిరిజన తాండాలలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ

బిజినపల్లి మండల పరిధిలోని చిన్న పీరు తండా, ఉడుగుల కుంట తాండలలో రాష్ట్ర





ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న నాణ్యమైన ఇందిరమ్మ చీరలను మంగళవారం నాడు పంచాయతీ కార్యదర్శి చిన్నయ్య,వి.ఓ.ఏ.జంప్వాల్య గిరిజన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. స్థానిక శాసనసభ్యులు. కూచుకుళ్ళ డాక్టర్ రాజేష్ రెడ్డి చొరవతోనే గిరిజన తండాలోని మహిళా సంఘాల సభ్యులకు మరియు ఇంటింటిలో అర్హులైన మహిళలందరికీ నాణ్యమైన ఇందిరమ్మ చీరలను త్వరతగతిన పంపిణీ జరుగుతుందని మండల నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజినపల్లి మండల నాయకులు మడావత్ గోవింద్, మాజీ సర్పంచ్ చందులాల్, మూడవత్ సాలెమ్మ , మునీందర్,రాంచందర్, కృష్ణ ప్రసాద్, శ్రీను, దీపక్, దుధ్యా, బాలు , సొమ్ల ,సేవియా మంగీలాల్ ప్రశాంత్ మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో లారీల కొరతను నివారించాలి

**లారీ కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకోవాలి**

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్**

బీబీనగర్ మండలంలోని వెంకిర్యాల,పల్లెగూడెం పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరతను నివారించి లారీ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం రోజున మండలంలోని వెంకిర్యాల,పల్లెగూడెం పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిపిఎం నాయకత్వం పరిశీలన చేసింది.గత ఐదు రోజుల క్రితం కాంటావేసి ధాన్యం బస్తాలు రైస్ మిల్లుకు పంపడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ లారీలు



రాకపోవడంతో మార్కెట్లోనే దాన్యం బస్తాలు ఉన్నాయని,వర్షం వస్తే తడిసి ముద్ద అయ్యే పరిస్థితి ఉందని అన్నారు.హమాలీలు ఐదు రోజులు పని లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఇట్టి విషయంపై ఆర్డిఓ కృష్ణారెడ్డి గారితో ఎమ్మార్వో శ్యాంసుందర్ రెడ్డితో మాట్లాడి వెంకిర్యాలకు మూడు,పల్లెగూడెంకు రెండు లారీలు చొప్పున పంపిస్తామని తెలిపారు అన్నారు.లారీ కాంట్రాక్టర్ యుద్ధప్రాతిపదికన లారీలను సమకూర్చాలని ఇంకా 20,30 లారీలకు సంబంధించినటువంటి ధాన్యం మార్కెట్లో ఉన్నదని తెలిపారు.దీనిపై సంబంధిత అధికారులు దృష్టి సారించి రైతులకు ఇబ్బంది జరగకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,నాయకులు మంద యాదగిరి బూరుగుపల్లి ప్రవీణ్ సాగర్,నరేష్, గోపాల్, చింతకింది ముత్యాలు,అబ్దుల్ సమ్మద్ తదితరులు

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456